1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
సోమవారం | జూలై 29. 2024 | www.navatelangana.com

నివాళులు అర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు

నవతెలంగాణ-పెద్దవూర



మండలంలోని మండలం చలకుర్త గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త తురక చిన్న సోములు అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. వారి పార్థివదేహానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ తుమ్మలపల్లి లలిత వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ గోదాల నారాయణరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పిల్లి శంకర్, కాంగ్రెస్ కార్యకర్తలు కుటుంబసభ్యులను పరామర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, సల్లా హన్మంతరెడ్డి ఉన్నారు.

కార్యకర్తను పరామర్శించిన ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి మండలపరిధిలోని గాంధీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని వద్యతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నేనావత్ జైపాల్‌నాయక్ అనారోగ్యంతో హైదరాబాదులోని ఓవైసీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదివారం హాస్పిటల్‌కు వెళ్లి జయపాల్‌నాయక్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసు కున్నారు. జైపాల్‌కు మెరుగైన వైద్య చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు.ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్‌ఖాన్, సైదానాయక్, శంకర్, విజయ్, జబ్బర్లాల్,తుక్కునాయక్, రవి తదితరులు ఉన్నారు.

ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరి రాములు డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నల్గొండ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగాయి. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఆశాలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు అమలు చేయాలని ఆయన కోరారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ 50 లక్షలు ఇవ్వాలని అదేవిధంగా మట్టి ఖర్చులకు 50వేలు చెల్లిస్తూ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సి హెచ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న రిజిస్టర్‌ను తొందరగా ప్రింట్ చేసి ఆశలకు అందించాలన్నారు. ఆశాలకు ఏఎన్ఎం, జీఎన్ఎమ్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, టెన్త్, ఓపెన్ టెన్త్, ఇంటర్ ఓపెన్, ఇంటర్, డిగ్రీ, టెట్, గ్రూప్ 1,2 తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశాలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలన్నారు. ఆశాలకు పారితోషకాల గైడ్ లైన్స్‌కు భిన్నంగా ఏఎన్‌సి తదితర టార్గెట్స్ ఎక్కువ కేసులు నమోదు చేయాలని ఆశాలను వేధింపులకు గురిచేస్తున్న జిల్లా అధికారుల పైన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యల పరిష్కారానికి ఈనెల 30న జరిగే చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. మహేశ్వరి,టి. వెంకటమ్మలు సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, ఆశ యూనియన్ నాయకులు వసంత, పార్వతమ్మపద్మ, కవిత, లలిత, విమల, ఎస్.కె. సలీమా, శ్రీదేవి, పుష్పలత, ధనలక్ష్మి సునీత, నిర్మల, విజయ, శైలజ, జయమ్మ, జ్యోతి, భాగ్యమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగ నడ్డి విరుస్తున్న కేంద్రం

- రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి పశ పద్మ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ వర్గాలై ఆదాని, అంబానీలకు రాయితీ కల్పిస్తూ వ్యవసాయ రంగాన్ని నడ్డి విరుస్తు సబ్సిడీ తగ్గిస్తూన్న మోదీ ప్రభుత్వ వైఖరి వ్యతిరేకంగా రైతాంగం పోరాటం నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి పశ్య పద్మ పిలుపునిచ్చారు. స్థానిక మగ్దూం భవనంలో రైతు సంఘం జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం ఆదివారం జరిగింది. సమావేశంలో పద్మ మాట్లాడుతూ రైతులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఈసారి ప్రవేశపెట్టిన బడ్జెట్లో 24 శాతం ఎరువులపై సబ్సిడీ తగ్గించి మోసం చేసిందని ఆరోపించారు. రైతంగాని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం తయారు చేసిన డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జిల్లాలో దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన ఎస్ఎల్‌బిసి, నక్కలగండి, బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు లను తక్షణమే పూర్తి చేసి రైతన్నకి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాకుండా భూమి పట్టా పాస్ పుస్తకం పహాణిల ఆధారంగా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని కోరారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఎండి మోహినుద్దీన్ అధ్యక్షత వహించగా జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం, వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య, దోటి పాండరి, ఉపాధ్యక్షులు దేపె సుదర్శన్ రెడ్డి, కోశాధికారి బుర్ర శేఖర్, వర్కల గోపాల్,శంత, ఎర్రబోతు పద్మ, బండిమీద యాదయ్య ఎస్. రాజు, వెంకటేశ్వర్ రావు, తీగల మాల్లా రెడ్డి, పాండు రంగారెడ్డి, జనార్దన్‌రెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్య కోర్సులో చేరేందుకు ప్రవేశాలు ఆహ్వానం

- లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కోఆర్డినేటర్ కోటయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ



అంబేద్కర్ యూనివర్సిటీ కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ డిగ్రీ కోర్సుల్లో 2024-25 సంవత్సరానికి ప్రవేశాలు ప్రారంభించినట్లు లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కో ఆర్డినేటర్ కోటయ్య తెలిపారు.ప్రవేశాల కొరకు ఆగష్టు 18 చివరి తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు దూరవిద్య ద్వారా చదువుకోవాలనుకునే విద్యార్థులు డా.బి ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ (బీ.ఏ/బీ.కాం/బీ.ఎస్సీ) కోర్సు లలో 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశాలకు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదలైనట్టు తెలిపారు.బీఎస్సీలో ప్రవేశానికి ఇంటర్ సైన్సు మ్యాథ్స్ గ్రూపు అభ్యర్థులు అర్హులు పదవ తరగతి తర్వాత రెండేండ్ల ఒకేషనల్ కోర్సులు చేసిన వారు కూడా అర్హులేనన్నారు. ఇంటర్మీడియట్ సర్టిఫికెట్ లేదా సమాన స్థాయి కలిగిన నేషనల్ ఓపెన్‌స్కూల్, తెలంగాణ ఓపెన్‌స్కూల్ సొసైటీ విద్యార్హత కలిగిన వారు అర్హులని చెప్పారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు, కోర్సులు తదితర వివరాలను. వెబ్‌సైట్‌లో పొందొచ్చని వెల్లడించారు.అదేవిధంగా ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును చెల్లించాలని, అంతకుముందు చేరిన విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేకపోయిన వారు కూడా ఆగష్టు 18వ తేదీలోపు ట్యూషన్ ఫీజును ఆన్ లైన్‌లో చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు, ఆన్‌లైన్‌లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే అధ్యయన కేంద్రంలోని మొబైల్‌నెంబర్ 7382929640ను సంప్రదించొచ్చని సూచించారు. డిగ్రీ ఓల్డ్ బ్యాచ్ విద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో ఫీజు సకాలంలో చెల్లించలేకపోయిన వారు 2015-16 విద్యాసంవత్సరం నుండి 2023-24 వరకు అడ్మిషన్ పొందిఉంటే నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్‌కార్డ్ లేదా టీఎస్ ఆన్‌లైన్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించొచ్చని వివరించారు. ట్యూషన్ ఫీజు చివరి తేది ఆగష్టు 18 వరకు చెల్లించవచ్చని తెలిపారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్


నవతెలంగాణ-నార్కట్‌పల్లి



సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొల్లు రవీందర్ జిల్లా కమిటీ సభ్యుడు దండు రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో ఆదివారం సంక్షేమ హాస్టల్ అధ్యయన యాత్రలో భాగంగా మండల పరిధిలోని బి వెల్లంలలో ఉన్న ఎస్సీ బాలికల హాస్టల్, నార్కట్‌పల్లిలో ఉన్న బీసీ బాలుర హాస్టల్లో సమగ్ర సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టల్లో కరెంటు పోతే ఇన్వెటర్ లేక చదువుకోడానికి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మెనూ సక్రమంగా అమలు చేయట్లేదన్నారు. ఒక్క బాత్రూంలో కూడా నల్ల కలెక్షన్ లేక వాటర్ తీసుకెళ్తున్నారని దీనివల్ల విద్యార్థులకు సమయం వృధా అవుతుందన్నారు. నార్కట్ పల్లిలో ఉన్న బీసీ హాస్టల్ పాత భవనం నుంచి కొత్త బిల్డింగ్‌కు మార్చాలని విద్యార్థులు కోరిన మార్చట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ ప్రారంభించి నెల రోజులు పూర్తవుతున్న నేటికీ నోట్ బుక్స్, బట్టలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు ఇవ్వలేదని, విద్యార్థులకు పోటీ పరీక్షల మెటీరియల్ ప్రభుత్వం అందించాలన్నారు. ప్రభుత్వం ప్రతి హాస్టల్లో ఆట వస్తువులు, లైబ్రరీ, దినపత్రికలు, అన్ని తరగతుల విద్యార్థులకు ట్యూషన్ ప్రారంభించాలని, ఖాళీగా ఉన్న వర్కర్ పోస్టులను భర్తీ చేయాలని, పైఅధికారులు రెగ్యులర్‌గా హాస్టల్ లను సందర్శించాలని కోరారు.

శ్రీశైలంకు పోటెత్తిన వరద నీరు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



ఎగువ కర్ణాటక రాష్ట్రంలో భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలోఅల్మట్టి డ్యాం పూర్తిస్థాయిలో నిండుకుండలా మారి అక్కడ చాలా గ్రామాలు ముప్పు గురవు తున్నాయి. అలాగే ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్న పరిస్థితుల్లో దిగువన ఉన్న జూరాల ప్రాజెక్టు కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. ఆదివారం సాయంత్రానికి జూరాల ప్రాజెక్టు 46 గేట్లను ఎత్తి దిగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని వదులుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టుకు 4 లక్షల 34 వేల 483 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 885 అడుగులు కాగా ప్రస్తుతానికి 874 అడుగుల వద్ద నీరు నిల్వ ఉంది.పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.87 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 168 టీఎంసీల సామర్థ్యం చేరుకుంది. ఏపీ, టీజీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 53,774 క్యూసెక్కుల నీటిని దిగువన ఉన్న నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తు టానికి 510.20అడుగుల వద్ద నీరు నిల్వ ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.5050 టి. ఎం.సిలు కాగా ప్రస్తుతానికి 132. 0098 టి.ఎం.సిలుగా ఉంది.కుడి కాలువ ద్వారా 6,041.క్యూసెక్కులు, ఎస్.ఎల్.బి.సి ద్వారా 400 క్యూసెక్కుల నీటిని మొత్తం 6,441.క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

జులై 30న శ్రీశైలం డ్యామ్ గేట్లను ఎత్తే అవకాశం...

శ్రీశైలం డ్యాంకు భారీ వరద వస్తున్న నేపథ్యంలో జులై 30న ఆంధ్రప్రదేశ్ జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు డ్యామ్ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి కష్టగేట్లను ఎత్తే అవకాశం.

వ్యాధుల కాలం.. అప్రమత్త అవసరం

- మండల వైద్యాధికారి మాసరాజు
- వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించిన వైద్య సిబ్బంది

నవతెలంగాణ-చండూరు



ప్రస్తుతం వర్షాకాలం మొదలవడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ బురదమయంతో పేరుకొని పోయాయి. సీజన్ వ్యాధులు ప్రబలి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పటికే ఎడతెరిపిల్లి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల రోడ్లపై నిలిచిఉన్న కుంటలలో దోమలు, పందులు స్తైరవిహారం చేస్తున్నాయి. దీంతో దోమలతో డెంగ్యూ మలేరియా టైఫాయిడ్, చికెన్ గున్యా బోదకాలు వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున వైద్య సిబ్బంది అప్రమత్తమయ్యారు. కలుషిత నీటి వల్ల డయేరియా టైఫాయిడ్ వ్లూ వ్యాధులు సోకుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటినిల్వ ఉంచకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తాచెదారం తొలగించాలని, పాత టైర్లు పగిలిన సీసాలో కుండలు పాత టైర్లు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వీలైతే వాటిని బయటపడే వేయాలని సూచిస్తున్నారు.

వైరల్ ఫీవర్ రావడానికి కారణాలు..

వైరల్ ఫీవర్ ఒకరి నుంచి ఒకరికి గాలి ద్వారా వ్యాప్తి చెందుతుంది. కొన్నిసార్లు శ్వాసనాళాల ద్వారా కూడా వ్యాప్తిస్తుంది. కలుషిత నీరు ఆహారం తీసుకున్నప్పుడు కూడా వైరల్ ఫీవర్ విజృంభిస్తుంది.

లక్షణాలు..

వైరల్ ఫీవర్‌తో బాధపడే వారిలో జ్వరం, ఒళ్ళు నొప్పులు, నీరసం, ఒంటిపై దద్దర్లు, వికారం, తలనొప్పి ఆకలి మందగించడం, గొంతు నొప్పి, ముక్కు రావడం, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తాయి.

వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఇంటిని, ఇంటి పరిసరాలను, ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. మురుగునీరు నిలిచిపోకుండా చూసుకోవాలి. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలి. వేడి వేడి ఆహారం తీసుకోవాలి. తాజా పండ్లను తీసుకోవాలి. దోమలతరలను వాడాలి. కిటికీలకు తెరలను ఏర్పాటు చేసుకోవాలి. జ్వరం వచ్చినప్పుడు వెంటనే వైద్యని సంప్రదించాలి. బయట ఆహారం అసలు తీసుకోవద్దు. ముఖ్యంగా పానీ పూరి జంక్ ఫుడ్ అసలు తీసుకోకూడదని వైద్యులు సూచిస్తున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరి చేరవు

: మండల వైద్యాధికారి మాసరాజు

మన చుట్టూ ఉండే ఇంటి పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. అప్పుడే వ్యాధుల నుంచి దూరంగా ఉండవచ్చు. ప్రస్తుత వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉన్నాయి. కాచి చల్లార్చిన నీటిని త్రాగడం ఉత్తమం. వేడివేడి ఆహారాన్ని తీసుకోవాలి. ఇంట్లోకి ఈగలు, దోమలు, రాకుండా జాగ్రత్తలు తీసుకుంటే రోగాలు దరిచేరవు. వర్షాకాలములో నీటి నిలువఉండకుండా చూసుకోవాలి.

కాళికామాత దేవాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ స్వయంభు కాళికామాత దేవాలయంలో ఆషాడ మాస చివరి ఆదివారం సందర్భంగా అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం బలిపీఠం వద్ద ఏర్పు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మెన్ బ్రహ్మదేవర రవిశంకర్ అధ్యక్షులు యల్లపు రెడ్డి యాదగిరి రెడ్డి, కందాల లక్ష్మీనారాయణ రెడ్డి, పూజారి సాయిరాం, డాక్టర్ నర్సిరెడ్డి భక్తులు పాల్గొన్నారు.

ఆషాడమాస గోరింటాకు ఉత్సవాలు

నవతెలంగాణ-నకిరేకల్

ఆషాడ మాసం సందర్భంగా నకిరేకల్ డాక్టర్స్ కాలనీలోని వివిఎస్‌కే ఎంక్లేవ్‌లో మహిళలు గోరింటాకు ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరవెల్లి రాగా కవిత, దోసపాటి వనజ, గుండా స్రవంతి, బ్రహ్మదేవర స్వప్న, శ్రీకాకోళ్ల హైమావతి, వీర్లపాటి విజయమ్మ, రాచకొండ పద్మ కొండ్లే మంజుల, కొండ్లె శైలజ పాల్గొన్నారు.

నివాళులర్పించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు చెందిన తూక్కాని శంభారెడ్డి ఆదివారం అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవ దేహాన్ని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సందర్శించి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, జిగిని బిక్షం రెడ్డి, జిట్టా చంద్రకాంత్, కాలనీవాసులు ఉన్నారు.

దుబ్బాక సతీష్ రెడ్డి వర్థంతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని నేరడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు దివంగత దుబ్బాక సతీష్ రెడ్డి వర్థంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహానికి ఎన్నారై దుబ్బాక అమరేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట స్థానిక నాయకులు దుబ్బాక వెంకట్ రెడ్డి, సతీష్ రెడ్డి కుమార్తె దుబ్బాక ఇషిత, ముషం శ్రీనివాసులు ఉన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

మండలంలో పంటల సీజన్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు కాలిపోయి రైతులు అనేక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నట్లుగా ఆమ్ ఆద్మీ పార్టీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యంపల్ల పురుషోత్తంరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్‌లోని 4 మండలాలకు కలిపి ఒకేఒక్క ట్రాన్స్పోర్ట్ వాహనం ఉండడం వల్ల, ట్రాన్స్‌ఫార్మర్ రిపేర్ కొరకు ప్రతి రైతుకు రూ.1000 ఖర్చు చేసి 20 రోజులు ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కరపత్రం విడుదల

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఏఐఎఫ్‌డిఎస్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగే సమావేశ కరపత్రాన్ని ఆదివారం పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పోతుగంటి కాశి, వసుకుల భరత్ మాట్లాడుతూ...ఆగస్టు ఒకటి రెండు తేదీలలో హైదరాబాదులో జరిగే ఏఐఎఫ్డిఎస్ జాతీయ జనరల్ బాడీ సమావేశాలను జయప్రదం చేయాలన్నారు. విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.ఈ కార్యక్రమంలో అనిల్, గురుస్వామి, శివ, ఆదిత్య ,సింహాద్రి పాల్గొన్నారు.

అధికార పార్టీలో బీసీలకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



అధికార పార్టీలో బీసీలకు న్యాయం చేయాలని బీసీ జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ బంటు సైదులు, రాపూలు పరమేష్ సీనియర్ నాయకుడు పుప్పాల సత్యం, కోలా సైదులు కోరారు. ఆదివారం బీసీ భవన్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.ఏండ్ల తరబడి జెండా మోసి. పార్టీ నీ అధికారంలోకి తీసుకువచ్చిన బీసీలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి న్యాయం చేయాలని కోరారు.మిర్యాలగూడ అధికార పార్టీలో సీనియర్ నాయకుడు చిరుమర్రి కృష్ణయ్య ఒకే పార్టీలో 50 సంవత్సరాలుగా తన సేవలందిస్తున్నారని తెలిపారు. ఏ ప్రభుత్వం వచ్చినా కూడా ఇతర పార్టీ వైపు చూడకుండా, తన పార్టీని తన తల్లి లాగా భావించి ఆయా పార్టీలు పదవులు ఇస్తా అని ఆశ చూపిన పార్టీలు మారకుండా తనకి ఏ పదవులు రాకపోయినా పార్టీ బలోపేతం కోసం కృషి చేశారని చెప్పారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రభుత్వం రావటానికి అహర్నిశలు కృషి చేసిన కృష్ణయ్యకు రాష్ట్రస్థాయిలో నామినేట్ పోస్ట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 50శాతం బీసీలకు నామినేట్ పోస్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా బీసీలకు పదవులు ఇవ్వడంలో వివక్ష చూపుతుందని విమర్శించారు. బీసీలను జెండాలు మోసే కూలీలుగానే పరిగణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు రాహుల్ గాంధీ బీసీ జనగణన జరిపి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. హామీ మేరకు రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా సోమలింగంయాదవ్, తోట వెంకటేశ్వర్లు, దాసరాజు జయ రాజు,అమృతం రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

చేనేత సమస్యలు పరిష్కరించాలని ర్యాలీ

- ప్రింటెడ్ చీరెలను దహనం చేసిన కార్మికులు

నవతెలంగాణ-చండూరు



చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చండూరులో చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లు, పద్మశాలీలు ఆదివారం చేనేత మహా ర్యాలీని చేపట్టారు. స్థానిక మార్కండేయ దేవాలయానికి చేరుకొని అక్కడి నుంచి ప్లకార్డులు, ఫ్లెక్సీ ప్రదర్శిస్తూ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ చౌరస్తాకు చేరుకున్నారు. రోడ్డుపై బైటయించి రాస్తారోకో చేశారు. ప్రింటెడ్ చీరలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ వాటిని దహనం చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ వీవర్ల సంఘం అధ్యక్షుడు జూలూరు ఆంజనేయులు మాట్లాడారు. 11 నెలలుగా త్రిఫ్ట్ ఫండ్ నిధులు రావడం లేదని, 8 నెలలుగా ఆగి చేనేత మిత్ర నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ మాదిరిగానే చేనేత రుణమాఫీని చేపట్టాలని ప్రభుత్వ పూచికత్తు పైన కార్మికులకు రూ. 2లక్షల చొప్పున రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వయసుతో సంబంధం లేకుండా చేనేత బీమాను అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత రంగానికి రూ.2000 కోట్లు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షుడు తిరందాసు దాసు శ్రీనివాసులు, చేనేత పరిరక్షణ సేవాసమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, డిసిసిబి డైరెక్టర్ జూలూరు శ్రీనివాస్‌లు, కౌన్సిలర్ రాధిక శ్రీనివాసులు, జాతీయ అవార్డు గ్రహీత గంజి యాదగిరి, కందగట్ల భావన ఋషి, ఉభయ కమిటీ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, కర్నాటి శ్రీనివాసులు, పులిపాటి ప్రసన్న, రావిరాల శ్రీను, చెరిపల్లి కృష్ణ, చెరుపల్లి అంజయ్య, తిరందాసు ఆంజనేయులు, చిట్టిప్రోలు వెంకటేశం, దుస్స గణేష్ తదితరులు పాల్గొన్నారు.

రేపు చలో హైదరాబాద్

నవతెలంగాణ-చిట్యాలటౌన్

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న జరిపే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ పిలుపునిచ్చారు. చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం జరిగిన గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ (సిఐటియు) యూనియన్ మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వర్షాకాలంలో ప్రజలు రోగాల బారినపడకుండా పని చేసి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే, గ్రామ పంచాయతీ వర్కర్స్ వేతనాలను సకాలంలో ఇప్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పీఎఫ్, ఈయస్ఐ సౌకర్యం కల్పించటం తోపాటు కనీస వేతనం ఇరువై ఆరు వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జరిపే చలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్మికులు హాజరు కావాలని కోరారు. మంకాల బాలమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు సిరిపంగి యాదయ్య, నందిపాటి గణేష్, యాదమ్మ లక్ష్మీ, నర్సింహా, లక్ష్మయ్య, రాములు, లింగస్వామి, సరిత, పార్వతమ్మ, మంగమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

కేతపల్లి : ఈ నెల 30న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ ఆదిమల్ల సుధీర్ కోరారు. ఆదివారం సీఐటీయూ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలనుండి ఎన్నో పోరాటాలు నిరసన కార్యక్రమాలు చేసిన గత ప్రభుత్వాలు స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు ఎ కోటయ్య, జి ఆశీర్వాదం, సైదులు, లింగయ్య, భద్రయ్య, జానయ, సైదులు, భిక్షం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నర్సింహాగౌడ్‌కు నివాళులు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన బాలగోని నరసింహ గౌడ్(80) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందగా.. ఆయన పార్థీవ దేహానికి మాజీ మార్కెట్ చైర్మెన్ కాటం వెంకటేశం పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట మాజీ ఉపసర్పంచ్ నూతి వెంకన్న, మాజీ దేవస్థాన చైర్మన్ తెలుసూరి సైదులు, తెలుసూరు లింగయ్య, చంద్రయ్య, గంట పుల్లారెడ్డి, కురు యాదయ్య ,జిల్లా నరసింహ, తోటకూరి బాలమల్లు, గుండెబోయిన నరసింహ, జక్కల శ్రీకాంత్, గుండెబోయిన మహేష్ ఉన్నారు.

క్లీన్ హోమ్ గ్రీన్ హోమ్ ప్రోగ్రాం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఈరోజు క్లీన్ హెూమ్ గ్రీన్ హెూమ్ ప్రోగ్రాం ఆర్గనైజర్ ఆదిమల్ల మణి రాజు ఆధ్వర్యంలో మరియు లైన్స్ క్లబ్ నల్గొండ గారి సహకారంతో చంద్రగిరి పిల్లాస్ కాలనీ కమిటీ సౌజన్యంతో కాలనీలో 300 మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనైనది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవ శ్రీ కొలను శివరామిరెడ్డి డీఎస్పీ నల్గొండ గారు పాల్గొని కార్యక్రమం ప్రారంభించారు ఈ సందర్భంగా, తమ చేతుల మీదుగా మొక్క నాటి మొక్కలు నాటే కార్యక్రమాన్నిప్రారంభించారు ఈ సందర్భంగా కొలను శివరామిరెడ్డి గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని, దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దానిలో భాగంగా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క అయినా నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కాలనీవాసులను కోరి ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఆదిమల్ల మణిరాజును అభినందించారు. అలాగే లైన్స్ క్లబ్ నల్గొండ కమిటీ అధ్యక్షులు డాక్టర్ కడిమి హరినాథ్ మాట్లాడుతూ రోజు రోజుకి భూగోళం పైన ఉష్ణోగ్రత పెరుగుతుంది. దీన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరం మొక్కలు నాటి అడవుల శాతం పెంచి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలని కోరినారు అలాగే లెన్స్ క్లబ్ నల్గొండ కమిటీ ఆధ్వర్యంలో 300 మొక్కల సంరక్షణ బాధ్యతను కూడా మేమే చేపడతామని హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్షులు వేముల సాయికుమార్ మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, ప్రాణకోటికి జీవాధారమైన ప్రతి ఒక్కరూ చెట్లను పెంచి పర్యావరణ కాపాడుతూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహెూత్సవం కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై శివకుమార్ , పుడమి సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డ ,లైన్స్ క్లబ్ కార్యదర్శి నిమ్మల పిచ్చయ్య, కోశాధికారి మందడి శంకర్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి రావుల శ్రీనివాసు, జీవీ రమణ రావు, ఏశ మల్ల సత్యనారాయణ, నరసింహ చార్యులు, కవిత, సైదాచారి, వీరేశం, గుర్రం శంకర్, అంజిరెడ్డి, నారాయణ వెంకటేశ్వర్లు, నాంపల్లి శ్రీనివాస్ బిక్షపతి, కాలనీ విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | జూలై 29, 2024 | www.navatelangana.com

సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి



నవతెలంగాణ-చిలుకూరు

నాగార్జునసాగర్ ఎడమ కాలవకి వెంటనే నీటిని విడుదల చేయాలని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లు నరసయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులలో గత సంవత్సరం నుండి వర్షాలు కురవకపోవడంతో బోర్ల బావులలో నీరు ఇంకి పోవడంతో ప్రజల దాహార్తి తీర్చడానికి ఎడమ కాలువ పరిధిలోని చెరువులను బావులను కుంటలను నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాలలో తీవ్రమైన త్రాగునీటి సమస్యలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే సాగర్ నీటిని విడుదల చేసి ప్రజల దాహార్తిని అధిగమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సాతులూరి గురవయ్య గ్రామ శాఖ అధ్యక్షులు సోమయ్య సత్యనారాయణ శ్రావణ కుమార్ పాల్గొన్నారు.

ఊరూరా వీధికుక్కల బెడద

నవతెలంగాణ-మఠంపల్లి

ఊరూరా ఏవీధిలో చూసినా ఊర కుక్కలు బెడద రోజురోజుకు పెరిగిపోతోంది. ఇటీవల రఘునాథపాలెం, మఠంపల్లిలలో అనేక మంది కుక్క కాటుకు గురయ్యారు. పాఠశాల ప్రారంభమై పిల్లలను బడికిపంపాలన్నా భయపడుతున్నామని పిల్లల తల్లిదండ్రులు వాపోతున్నారు. తాజాగా ఆదివారం మఠంపల్లి మండల కేంద్రంలో ఐదేళ్ల బాలుడు కుక్క కాటుకు గురయ్యాడు. గ్రామాల్లో ఏ వీధిలో చూసిన పది కుక్కలకు పైన సంచరిస్తున్నాయి. గ్రామాల్లో పగలైనా, రాత్రయినా ద్విచక్ర వాహనాలపై ప్రయాణ చేయాలంటే అడలిపోతున్నారు. ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. హైకోర్టు సైతం కుక్కల బెడదనుండి ప్రజలను ఎలా కాపాడాలో ఆలోచించాలని సూచించింది. అయినా ఎక్కడా కుక్కల బెడద తొలగించే పరిస్థితి కనిపించట్లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు స్పష్టమైన చర్యలు తీసుకొని కుక్కల బెడదనుండి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

చివరి భూములకు నీరందేన.. ?

- మరమ్మతులు చేపట్టక దెబ్బతిన్న సాగర్ మైనర్ కాలువ
- కంపచెట్లు, బండరాళ్లతో కూరుకుపోయిన వైనం
- మూసుకుపోతున్న కాలువ బాటలు
- బీడులుగా మారుతున్న చివరి భూములు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలోని మైనర్ కాలువలకు ఆధునీకరణ మరమ్మతు పనులు చేయకపోవడంతో కాలువ కట్టలు దెబ్బతిన్నాయి. కాలువ మధ్యలో కంపచెట్లు, పిచ్చి చెట్లు పెరగటం, కాలువలకు ఇరువైపులా కంప చెట్టు పెరగడంవల్ల కాలువలపై నడిచే పరిస్థితి లేదు. కాలువల ద్వారా చివరి భూములకు నీరందే పరిస్థితి అంతకంటే ఎక్కువగా లేదు. ఫలితంగా కాలువల ఆయకట్టు పరిధిలో నిర్దేశించిన పొలాలకు సాగునీరు కొన్ని సంవత్సరాలుగా అందడంలేదు. ఫలితంగా కాలువ చివరి భూములు బీడు భూములుగా మారుతున్నాయి. దీనివల్ల ఆయకట్టు రైతుల పరిస్థితి తమ భూముల గురించి చూసుకొని మురవడం చెప్పుకొని ఏడవటం సామెత మాదిరిగా మారింది. హుజూర్‌నగర్ పట్టణ పరిధిలో ఎన్ఎస్పి లింగగిరి మేజర్ కాలువ కట్టలపై పేదలు ఇల్లు వేసుకొని ఉండటంతో కాలువ వెడల్పు పరిణామం మరింత తగ్గిపోయింది. కాలువల మరమ్మతు చేపట్టి ఆయా బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న ఆయకట్టు సాగయ్యే విధంగా చూడాలని ప్రతి సంవత్సరం రైతులు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఎన్ఎస్పి అధికారులకు తెలియజేసినా ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వం కాలువల మరమ్మతులకు కావలసిన నిధులను పూర్తిస్థాయిలో సకాలంలో కేటాయించకపోవడం కేటాయించిన నిధులతో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టకపోవడం అధికారులు కాంట్రాక్టర్లు చేతివాడం ప్రదర్శించటం మూలంగా ఈ ఏడాది చేసినా మరమ్మతులు వచ్చే సంవత్సరం ఆనవాళ్లులేకుండా పతున్నాయి. కొన్ని సంవత్సరాలుగా చివరి భూముల రైతులు నేటి ఎద్దడిని ఎదుర్కొని ఇబ్బందులు



పడుతున్నారు. గత్యంతరం లేని పరిస్థితిలో వచ్చే నీటిని ఆయకట్టు చివరి రైతులు నమ్ముకోకుండా లక్షల రూపాయలు వెచ్చించి బోర్లు బావులు పైపులైన్లు ఏర్పాటు చేసుకొని తమ పంటలను సాగు చేసుకుంటున్నారు. పెట్టుబడుల కోసం ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. కొన్ని ప్రాంతాలలో కాలువలపై విద్యుత్ మోటార్లను తాత్కాలికంగా ఏర్పాటు చేసుకొని వ్యవసాయం చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. గత సంవత్సరం ఖరీఫ్ రవి సీజన్లో సాగర్ నీటి విడుదల కాకపోవటంతో రైతులు బోరుబావుల కోసం మరియు వ్యవసాయ భవన కోసం మరింత ఖర్చు చేయాల్సిన పరిస్థితి వచ్చింది ముఖ్యంగా హుజూర్నగర్ మండల పరిధిలోని లింగగిరి శ్రీనివాసపురం అమరవరం అంజలిపురం అమర్ నగర్ మరియు మఠంపల్లి మేళ్లచెరువు మండలాల పరిధిలోని పలు గ్రామాలు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో ఉన్నప్పటికీ చివరి భూములకు సాగర్ నీరు చేరకపోవడంతో లిఫ్టులు ఏర్పాటు చేసుకున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో మేళ్లచెరువు మఠంపల్లి మండలాల పరిధిలోని పలు గ్రామాల్లో మిర్చి పత్తి వంటి మెట్ట పంటలను సాగు చేసుకుంటున్నారు. డిజైన్ ప్రకారం ముక్త్యాల కెనాల్ కు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉండగా ఏనాడు 1300 క్యూసెక్కుల కంటే ఎక్కువ నీరు విడుదల కాలేదు కాలువలు సక్రమంగా లేకపోవడంతో పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయలేకపోతున్నారు. పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసినట్లయితే కాలువ కట్టలు సక్రమంగా లేక తెగిపోయే పరిస్థితి ఉంది ప్రతి ఏడాది సాగర్ నీట విడుదల ఆగిపోయిన అనంతరం కాలువలకు మైనర్లకు చేయాల్సిన మరమ్మతుల గురించి అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించి సకాలంలో నిధులు మంజూరై మరమ్మత్తులు చేసినట్లయితే కాలువల పనుల్లో నాణ్యత పెరిగి చేసిన పనులు శాశ్వతంగా ఉండే అవకాశం ఉంది రైతులకు కూడా ఇబ్బంది లేకుండా ఉంటుంది ఈ విధంగా కాకుండా కాలువలకు నీటివిడుదలకు 15 నుండి 20 రోజుల ముందు కొన్ని సందర్భాల్లో కాలువలు నీరు విడుదలైన తర్వాత కాల్వలకు చేస్తున్న నాసిరకం మరమ్మతులు వల ఉపయోగం లేకుండా పోతుంది కాలువల మరమ్మతులు మొదటి నుండి జరుగుతున్న అడ్డు అదుపు లేని అవినీతి వల్ల పనుల్లో నాణ్యత ప్రమాణాలు లేకపోవడం వల్ల ఆశించిన లక్ష్యం నెరవేరడ లేదు ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ క్షేత్రస్థాయిలో లేకపోవడం వల్ల క్రింది స్థాయి అధికారుల అడ్డు అదుపు లేని అవినీతి మూలంగా సమస్యలు పరిష్కారం కావడం లేదు ఇప్పటికైనా ప్రభుత్వం మైనర్ కాలువల కువెంటనే మరమ్మతులు చేపట్టి వాటి కింద సాగు చేస్తున్న ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందేలా అధికార యంత్రాంగం చూడాల్సింది. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. మైనర్ కాలువల కింద సేద్యం చేస్తున్న రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది.



కత్తి సాలమ్మ మృతి బాధాకరం

- సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్

నవతెలంగాణ-గరిడేపల్లి

కత్తి సాలమ్మ మృతి బాధాకరమని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్ కే యాకూబ్ అన్నారు. మండల పరిధిలోని మంగపురం గ్రామంలో అనారోగ్య కారణాలతో ఆదివారం మరణించిన పంచాయతీ కార్మికురాలు సాలమ్మ పార్థివ దేహానికి ఆదివారం ఆయన నివాళులర్పించి మాట్లాడారు. పంచాయతీ కార్మికురాలు సాలమ్మ మృతి బాధాకరమని, సాలమ్మ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగరాజు మాజీ ఎంపిటిసి సందీప్ కార్మికులు కొండ సైదులు నర్సిరెడ్డి మహేష్ కత్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు



వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

- వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో తెలిపిన విధంగా వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 29న జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్ మిర్చి యార్డులో జరిగే జిల్లా మూడవ మహాసభను విజయవంతం చేయాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ మహా సభలకు పెద్ద ఎత్తున వికలాంగులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ జిల్లా సమావేశాలకు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర అధ్యక్షులు కే వెంకట్ ,రాష్ట్ర కార్యదర్శి అడ్వయ్య లు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన వెంకన్న, గౌరవ అధ్యక్షులు శిరం శెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.



గురువులకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-సూర్యాపేట

గురు పూర్ణిమ (వ్యాస పూర్ణిమ) సందర్భంగా ఆదివారం స్థానిక సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రంలో యోగా గురువులకు యోగ సాధకులు ఘనంగా సన్మానించారు. ప్రముఖ యోగ గురువు చాడ పాపిరెడ్డితో పాటు సుదర్శన్‌రెడ్డి, మమతలను ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం యోగా గురువు చాడ పాపిరెడ్డి మాట్లాడారు. గురువులు నేర్పిన బోధనాలను గుర్తు చేసుకుందామని వాటికి కట్టుబడి ఉందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంత్ నిరంకార్ సంస్థ జిల్లా ఇన్చార్జ్ కడారి సరళ, భాస్కరాచారి, వల్కి లింగయ్య, సుదర్శన్‌రెడ్డి, మమత, గోరంట్ల శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్, మధు, కృష్ణారెడ్డి, సుజాత, వాసవి, స్వాతి, శ్రీదేవి, కల్పనా, కిరణ్మయి, నవత, మంజుల, మురళీకృష్ణ, స్వరూప,హేమ మొదలగు సాధకులు పాల్గొన్నారు.

పార్టీల అధ్యక్ష పదవులను బలహీన వర్గాలకివ్వాలి

- సామజిక న్యాయ పోరాట సమితి వ్యవస్థాపకులు, న్యాయవాది తల్లమల్ల హసేన్

నవతెలంగాణ-సూర్యాపేట

పార్టీ కార్యక్రమాల్లో జెండాలు మోస్తూ, పార్టీల అభివృద్ధి కోసం తమ కుటుంబాన్ని, తమ ఆస్తులను త్యాగం చేస్తూ కృషి చేస్తున్న బిసి, ఎస్సీ, ఎస్టి నాయకులకు రాష్ట్ర అధ్యక్ష పదవులు ఇవ్వాలని సామజిక న్యాయ పోరాట సమితి వ్యవస్థాపకులు, న్యాయవాది తల్లమల్ల హసేన్ అన్నారు. ఆదివారం స్థానిక సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో రాజకీయపార్టీలలో, సామజిక న్యాయం అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీనియర్ దళిత నాయకులు టీ యంఆర్పియస్ జాతీయ కన్వీనర్ తప్పెట్ల శ్రీరాములు, విశ్రాంత తహసీల్దార్, సామజిక న్యాయవేదిక అధ్యక్షులు భద్రయ్యలు మాట్లాడుతూ అన్ని పార్టీలలో కూడా రాష్ట్ర అధ్యక్ష పదవులలో అగ్రకులాలవారు మాత్రమే ఉన్నారని విమర్శించారు. అనంతరం పలు అంశాలపై తీర్మానం చేశారు. ఈ సమావేశంలో డీటీఫ్ జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య, లంబాడి హక్కులపోరాట సమితి జిల్లా అధ్యక్షులు, నాగేందర్ నాయక్, డి.బి.హెచ్.యస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, బీసీ సంక్షేమం జిల్లా అధ్యక్షులు చలమళ్ళ



నర్సింహ, రజక సంఘము రాష్ట్ర నాయకులు సట్టు నాగయ్య మహిళ సంఘము నాయకులు చెన్నాగోని అంజమ్మ, అన్నెపర్తి పద్మ,బీసీ సంఘము రాష్ట్ర కార్యదర్శి కంచుకోమ్ముల వెంకట్, బచ్చలకూరి జానయ్య, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి వంగూరి రమేష్, ఎస్సి, ఎస్టీ ఉపాధ్యాయ సంఘము జిల్లా అధ్యక్షులు అయోధ్య,నామ నాగయ్య, మంగ్తనాయక్, వీరేష్ నాయక్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి దాసరి దేవయ్య, మాలమహానాడు జిల్లా అధ్యక్షులు బోయిల అఖిల్, కార్యదర్శి గాజుల నర్సయ్య, తెలంగాణ విద్యార్థి వేదిక రాష్ట్ర నాయకులు గుండాల సందీప్ పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



- ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-అర్వపల్లి

కాంగ్రెస్ పార్టీ నాయకుల మృతి పట్ల ఆదివారం పలువురుని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మండల పరిధిలోని సూర్యనాయక్ తండాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బానోత్ భాగ్య మృతి చెందగా.. ఎమ్మెల్యే సామేలు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. మండలంలోని కోడూరు గ్రామంలో చంచల అనసూర్య మృతి చెందారు. వారి కుటుంబీకులను పరామర్శించారు. కొమ్మాల గ్రామంలో ఇటీవల గడ్డం ఎల్లమ్మ మృతి చెందారు. ఆమె చిత్ర ప్రటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు అని రెడ్డి రాజేందర్ రెడ్డి మండల అధ్యక్షులు మోరపాక సత్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైరబోయిన మహారాజు ఆయా గ్రామాలకు చెందిన సీనియర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి విడుదలకు రైతుల ఎదురుచూపులు

- కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

సమృద్ధిగా వర్షాలు కురుస్తూ పైన ఉన్న ప్రాజెక్టులకు జలకల సంతరించుకోవడంతో నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు ఆనందోత్సవాలతో నీటి విడుదల కోసం ఎదురుచూస్తున్నారని కౌలు రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నెం పాపిరెడ్డి ఆదివారం



ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు ముందుగా ప్రణాళిక తయారుచేసి ఆగస్టు 10 వరకు నీరు విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నీటిపారుల శాఖ సమావేశం కావాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంటనే కృష్ణ బేసిన్‌కు నీటి సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాగార్జున సాగర్ ఎడమ కాలుకు నీటి విడుదల చేసేందుకు సమాయత్తం కావాలని రైతాంగం పక్షాన ఆయన కోరారు.

ముదిగొండ అమరవీరుల స్ఫూర్తితో భూపోరాటాలు ఉధృతం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

ముదిగొండ అమరవీరుల పోరాట స్ఫూర్తితో భూపోరాటాలు ఉధృత్వం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ముదిగొండ అమరవీరుల 17వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక ఎంవిఎన్ భవన్‌లో అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 190 ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సాగినటువంటి మహత్తర భూపోరాటం ఒక చారిత్రాత్మకమైన పోరాటం సందర్భంగా ముదిగొండ మండల కేంద్రంలో పేదలకు భూములు పంచాలని ఇళ్ల స్థలాలు కేటాయించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న ప్రజల పైన నాటి ప్రభుత్వం కాల్పులు పూనుకోవటం ఆ కాల్పుల్లో ఏడుగురు మృతి చెందడం జరిగిందని పేర్కొన్నారు. ఆ పోరాట స్ఫూర్తితో భూ పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు తమ ఎన్నికల వాగ్దానంలో భూములు పంచుతామని ఇల్లు నిర్మిస్తామని చెప్పి అనేక వాగ్దానాలు చేసినప్పటికీ నేటికీ అమలుకు నోచుకోవటం లేదని ఆయన విమర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా లక్షల ఎకరాల భూములు



భూస్వాములు రియల్ ఎస్టేట్ బ్రోకర్లు అప్పనంగా ఆక్రమించుకొని అనుభవిస్తున్నారని ఆయన ఆరోపించారు. భూస్వాములు రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆక్రమించుకున్న భూమిని వెలికి తీసి పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న కాలంలో ఎర్రజెండా నాయకత్వం భూ ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, గొర్రెల మేకల సంఘం జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, మామిడి సుందరయ్య, పాటల గోపి తదితరులు పాల్గొని అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

గ్రామాల్లో వైద్యసేవలు అందించాలి

- రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ



నవతెలంగాణ-చివ్వెంల

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించాలని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఉండ్రుగొండలో ఆదివారం రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ చివ్వెంల మండల ఆర్ఎంపి, పీఎంపీ వైద్యుల నూతన సంఘ ఎన్నిక ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండల సంఘ గౌరవ అధ్యక్షులుగా మొగదాల నాగరాజు, అధ్యక్షులుగా సొల్లేటి సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శి గుడిసె రామకృష్ణ ఉపాధ్యక్షులు సైదులు, కోశాధికారి చింతల వేలాద్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేందర్ ఈసీ మెంబర్స్ గా మొలుగూరి అశోక్, మైబెల్లీ, శోభన్, శ్రీను, సతీష్, రమేష్ ఎన్నికయ్యారు. ఈ ప్రమాణ స్వీకారానికి రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పొనుగోటి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి గుణగంటి వెంకన్న గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ దంతగాని రవిబాబు, అన్ని గ్రామాల వైద్యులు హాజరయ్యారు.

'పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి'

నవతెలంగాణ-తుంగతుర్తి

గత ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతే గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని మండల సర్పంచ్ల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు లకావత్ యాకు నాయక్ అన్నారు. ఆదివారం ఆయన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అభివృద్ధి అనే ఆకాంక్షతో వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, వీధిలైట్ల నిర్వహణ, పారిశుద్ధ్య నిర్వహణ, క్రీడా ప్రాంగణాలు మొదలగు అనేక కార్యక్రమాలు విడతలవారీగా చేపట్టి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించారన్నారు. ఎంతో కష్టపడి గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకెళ్లిన సర్పంచుల బిల్లుల చెల్లింపులో నూతన కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం వహిస్తూ.. సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. బిల్లులు విడుదల చేసిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని లేనిచో ఆగస్టు 2న సెక్రటేరియట్ ముందు గాంధేయ మార్గంలో మార్గంలో నిరసన చేపడుతామని అన్నారు.

సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

- రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్



నవతెలంగాణ-కోదాడరూరల్

నాగార్జునసాగర్ ఎడమ కాలువ రైతులకు ప్రభుత్వం సాగునీటిని విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్, సీపీఐ మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావులు తెలిపారు. ఆదివారం పట్టణ పరిధిలోని తమ్మరలో జరిగిన సమావేశంలో రైతులతో కలిసి వారు మాట్లాడారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో తక్షణమే రైతులకు సాగునీటిని విడుదల చేస్తే నారుమల్లు పోసుకొని పంటలు పండించేందుకు వీలుంటుంది అన్నారు. అదేవిధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసా నిధుల కోసం గ్రామంలో రైతులందరూ పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారని ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, తమ్మర కార్యదర్శి మాతంగి ప్రసాద్,బత్తినేని శ్రీను, కమతం కుటుంబరావు,మాతంగి రమేష్, కొండ కోటేశ్వరరావు, అల్వాల గురవయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల సంరక్షణకు మన వేదిక నిరంతరం కృషి



- తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేపి మంగ

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని వారికి నాణ్యమైన విద్య అందించడానికి పాఠశాలల సంరక్షణకు మన వేదిక నిరంతరం కృషి చేయాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కేపి మంగ అన్నారు. ఆదివారం స్థానిక సిద్దార్థ హైస్కూల్‌లో డివిజన్ అధ్యక్షులు జె. నరసింహారావు అధ్యక్షతన జరిగిన డివిజన్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడానికి మన వేదిక నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ పాఠశాలల్లో వార్డు సభ్యుడు పిల్లల నుండి ఒక ఉన్నత స్థాయి ఎమ్మెల్యే, ఎంపీ ,ఉన్నత స్థాయి అధికారి కలెక్టర్ పిల్లలు కూడా ఈ పాఠశాలలో చదివినప్పుడే పాఠశాలకి న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఆర్ ధన మూర్తి, ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ , కోదాడ డివిజన్ అధ్యక్షులు వి వెంకటరమణ , డివిజన్ ప్రధాన కార్యదర్శి జి కృపాకర్ , కోశాధికారి శ్రీదేవి , స్వప్న , అంజయ్య , వెంకట్ రెడ్డి లు పాల్గొని ప్రసంగించారు. తదనంతరం నూతనంగా సూర్యాపేట డివిజన్ కమిటీని ఎన్నుకొన్నారు ఈ కమిటీలో తిరిగి మరోసారి అధ్యక్షులుగా జె. నరసింహ రావు, జనరల్ సెక్రెటరీగా జి కృపాకర్, కోశాధికారిగా శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా వెంకట రెడ్డి, స్వప్న, జానయ్య తదితరులు ఎన్నికయ్యారు. వారికి జిల్లా అధ్యక్షులు అభినందనలు తెలియజేశారు.

రేపటి నుంచి గిరిజనసంఘం చైతన్య సదస్సులు

- రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా పాండు నాయక్

నవతెలంగాణ-గరిడేపల్లి

సూర్యాపేట జిల్లా గిరిజన సంఘం చైతన్య సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మంగాపురం తండా గిరిజన సంఘం ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, జిల్లా అధ్యక్షులు మాలోతు బాలు నాయక్‌లు మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన అభ్యున్నతి కొరకు చట్టసభలలో ఆమోదించిన చట్టాలను ఉపకార పథకాలు ప్రభుత్వ ఉత్తర్వులు అమలు జరిపించుకునే విధంగా తెలంగాణ గిరిజన సంఘం కార్యకర్తలను గిరిజన యువకులను చైతన్యం చేయడం కొరకు గిరిజన సంఘం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జులై 30, 31న మఠంపల్లి మండల కేంద్రంలో జరుగు సూర్యాపేట జిల్లా గిరిజన సంఘ చైతన్య సదస్సుకు గిరిజన యువకులు విజ్ఞానవంతులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె యాకూబ్, మాజీ సర్పంచ్ రాచమల్ల రామస్వామి ధరావత్ బుర్ర చిన్న సంఘం నాయకులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-చిలుకూరు

పేకాడుతున్న పలువురిని అరెస్టు చేసిన ఘటన ఆదివారం చిలుకూరు మండలంలోని బేతవోలు గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేతవోలు గ్రామానికి చెందిన జిల్లా ప్రసాద్ ఇంట్లో చిలుకూరు గ్రామానికి చెందిన కొండా వెంకన్న కొండా సతీష్ ఎం లక్ష్మీనారాయణ, గౌరు ప్రసాద్ జువాడి కోటేశ్వరరావు ఇట్టి మల్ల వీరస్వామి జిల్లా సతీష్ హుజూర్నగర్ గ్రామానికి చెందిన చొప్పడి ఎర్రయ్య గుండు సైదులు పేకాట ఆడుతుండగా విశ్వాసనీయ సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి వారి వద్ద నుండి 58 వేల రూపాయల నగదు 6 సెల్ ఫోన్లు, 5 బైకులు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లుగా చిలుకూరు ఎస్సై సురభి రాంబాబు తెలిపారు. చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎంతటి వారిపైన అయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

లక్ష్మీనారసింహస్వామి వారి సన్నిధిలో సజ్జనార్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట ఆదివారం తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీలక్ష్మీనారసింహస్వామిని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఎండి వి.సజ్జనార్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు వారికి ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేకదర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆశీర్వాదమండపం వద్ద వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. కార్యనిర్వహణాధికారి ఏ భాస్కర్‌రావు లక్ష్మీ నారసింహస్వామి వారి లడ్డూ ప్రసాదం అందజేశారు.



సంక్షేమ హాస్టళ్లకు నూతన మెనూ అమలుచేయాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల కృష్ణ

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

భువనగిరి పట్టణకేంద్రంలోని ఎస్సీ బాలురహాస్టళ్లను ఆదివారం సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకున్నామని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నంపట్ల అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.నెలల తరబడి కాస్మోటిక్ బిల్లులు రాక ఇక్కట్లు పడుతున్నారని తెలిపారు.గత ప్రభుత్వం ప్రకటించిన కొత్త మెనూను ఈ ప్రభుత్వం అమలుచేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో ఉన్న సంక్షేమహాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చిలుక మహేష్ పాల్గొన్నారు.





సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం ఆదివారం, గ్రామంలోని భాగ్యమ్మ రూ. 3600, సిద్ధులు రూ.37500 రూపాయలు, బాలయ్య 39 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను మాజీ ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో యూనియన్ సభ్యులు గురజాల లక్ష్మారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఏఐటీయుసీ లారీ డ్రైవర్స్, క్లీనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం గురిజాల లక్ష్మారెడ్డి కుటుంబానికి రూ.26వేల ఆర్థికసాయం అందజేశారు.ఆయన కుటుంబానికి ఆసరాగా ఉంటామని యూనియన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బత్తుల సత్తయ్య, బాలగోని గణేష్, వీరమళ్ళ రామలక్ష్మయ్య,బుర్ర శ్రీశైలం, బోయపల్లి మల్లేశం, రేపాక రమేష్, వీరమళ్ళ నర్సింహ, మాధవరెడ్డి, వి. రామనర్సింహ, కొండగడప వెంకటేశ్, కొండగడపఅర్జున్, గోలి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం పెంచికల్‌పహాడ్ గ్రామంలో అనారోగ్య కారణాలు వల్ల పెంటమ్మ మరణించగా , ఆమెకు ఎవరూ లేకపోవడంతో గ్రామానికి చెందిన యువ నాయకుడు గోపిరాజు రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో బాల్దారాములు, సిలివేరు మధు, గోపె రంజిత్, సిలివేరు జమదగ్ని, భువనగిరి ఎల్లయ్య, చింతల కిష్టయ్య, గోపి, నర్సింహ, చింతల బాలయ్య, సిలివేరు మహేష్, సిలివేరు బాలరాజు, సిలివేరు లక్ష్మణ్, గోపి, తిరుమలేష్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనారాయణ కల్యాణ ఆహ్వానపత్రిక అందజేత

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం బహుపేట ఆదివారం, కాచారం కైలాసపురంలో ఆగస్టు 9 శుక్రవారం జరిగే శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ కల్యాణమహోత్సవ ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్ ఐలయ్య, యాదాద్రి జిల్లా డీసీపీ రాజేష్‌చంద్రలకు డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి ఆహ్వానపత్రిక అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కల్యాణంతో పాటు అమ్మ వారికి బోనాలు కూడా సమర్పించారు. అమ్మవారి, స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డిభాస్కర్‌రెడ్డి, ఎడ్లరాంరెడ్డి పాల్గొన్నారు.



వ్యాయామ ఉపాధ్యాయునికి సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జనగాం జిల్లా రఘునాథ్‌పల్లిలో జరిగిన జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎన్నికల కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నుండి పరిశీలికులుగా వెళ్లిన వ్యాయామఉపాధ్యాయులు, ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు పూలాగయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారు.



స్థానికసంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

నవతెలంగాణ-బొమ్మలరామారం

స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కె.అచ్చయ్య అన్నారు.మండలకేంద్రంలో ఆదివారం బీజేపీ మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కె.అచ్చయ్య మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామన్నారు.బీజేపీ అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా ప్రతి కార్యకర్తా సైనికుల్లా పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చిమ్ముల రవీందర్‌రెడ్డి, కిషన్ మోర్చా అధ్యక్షులు పక్కీర్ రాజేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు భీమరి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ పాములపర్తి నరేష్‌చారి, నాయకులు చీరగణేష్, చీరాల విక్రాంత్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



విద్యాసంస్థలకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సోమవారం స్కూళ్లకు, కాలేజీలకు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు దినంగా ప్రకటించింది. జులై ఏడవ తేదీ నుండి ఆగస్టు నాలుగో తేదీ వరకు హైదరాబాద్ నగరంలో బోనాల సంబురాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో యాదాద్రి జిల్లా, ఆలేరు నియోజకవర్గం లోనిపలు గ్రామాల నుండి, పట్టణం నుండి పెద్దఎత్తున బంధుమిత్రుల ఇండ్లకు పిల్లాపాపలతో కలిసి కుటుంబ సభ్యులందరూ తరలి వెళ్లారు.అమ్మవార్ల ఆలయాలను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మంత్రి వెంకట్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే గాదరి క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ-మోత్కూర్

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే, గాదరి కిశోర్‌కుమార్,వెంటనే క్షమాపణ చెప్పాలని టీపీసీసీ నాయకులు,అడ్వకేట్ పర్రె-పాటి యుగంధర్ అన్నారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.దొంగనోట్ల ముద్దాయి గాదరి కిషోర్‌కుమార్ నోరు అదుపులో పెట్టుకోవాలని, అక్కడ ఉన్నది వెంకట్ రెడ్డి, నీలాగా అక్రమాలు,అత్యాచారాలు చేసిన వారు కాదన్నారు.బిడ్డా మళ్ళీ నోరు జారితే నాలుక చిలుస్తామని, ప్రభుత్వపాలనలో ఏవైనా లోపాలు ఉంటే ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న పార్టీలు లోపాలను ఎత్తి చూపి వాటిని మార్చుకునే విధంగా ప్రభుత్వానికి సూచనలు ఇస్తే స్వాగతిస్తామిస్తామన్నారు.ప్రజాపాలన చేస్తున్న ప్రభుత్వంపై, మంత్రులపై తీవ్రమైన పదజాలాన్ని వాడుతూ యువతను రెచ్చగొట్టి రాజకీయలబ్ధి పొందడానికి చూస్తే సహించమన్నారు.



నూతన లేబర్‌చట్టాలపై కార్మికులు ఉద్యమించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

నవతెలంగాణ-రామన్నపేట

నూతన కార్మిక చట్టాలతో కార్మికుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారుతుందని, నూతన చట్టాలపై స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సీఐటీయూ జిల్లా రాజకీయ శిక్షణా తరగతుల్లో భాగంగా ఆదివారం రెండవ రోజు 'నూతన లేబర్ కోడ్-కార్మికులపై ప్రభావం' అనే అశంపై భూపాల్ మాట్లాడారు.మోడీ ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న కార్మికచట్టాల మూలంగా హక్కులు హరించబడుతున్నాయన్నారు.సంఘాలు పెట్టడానికి శ్రమదోపిడీ చేసే యాజమాన్యాలపై సమ్మె చేయడానికి అనేక షరతులు పెట్టి కార్మికులను మోసగిస్తుందన్నారు.బడా పెట్టుబడిదారులకు ఎర్ర తివాచీపరిచి అనేకసార్లు కార్మికులు సంఘటిత ఉద్యమాలు చేసి సాధించుకున్న చట్టాలను మార్చి నూతన చట్టాలు తమకు అనుకూలంగా మలుచుకుంటున్నాయని విమర్శించారు.మోడీ సర్కార్ తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలపై అన్ని వర్గాల కార్మికులు సంఘటితంగా పోరాటాలకు సిద్ధమై మరో స్వాతంత్రోద్యమంలా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శోభన్ శ్రమ దోపిడీపై, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం 'సీఐటీయూ నిర్మాణం-పని పద్ధతులపై' వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, జిల్లా ఉపాధ్యక్షులు దోనూరినర్సిరెడ్డి, ఎండి పాష, గొరిగె సోములు, తుర్కపల్లి సురేందర్, సహాయ కార్యదర్శులు మాయకృష్ణ, బోడబాగ్య, సుబ్బూరి సత్యనారాయణ, గ్రామ పంచాయతీ యునియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, జిల్లా అధ్యక్షకార్యదర్శులు గడ్డం ఈశ్వర్, బందేల భిక్షం, రాదారపు మల్లేశం, సీఐటీయూ నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ పంచాయతీ యునియన్ మండల అధ్యక్షులు నకిరేకంటి రాము, భవన నిర్మాణ కార్మిక నాయకులు వంగాల మారయ్య, మంచాల మధు తదితరులు పాల్గొన్నారు.



అన్ని విధాలుగా ఆలేరు నియోజకవర్గానిన అభివృద్ధి చేస్తాం

- రైతుల రుణమాఫీతో దేశానికి తెలంగాణ రోల్డ్ మోడల్
- ఒక్కసీసీ కెమెరా 10 మంది పోలీసులతో సమానం
- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

అన్ని విధాలుగా ఆలేరు నియోజకవర్గంను అభివృద్ధి చేస్తామని, రైతుల రుణమాఫీతో దేశానికి తెలంగాణ రోల్డ్ మోడల్‌గా నిలుస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.యాదగిరిగుట్ట మండలం బహుపేట ఆదివారం, వాటర్ ప్లాంట్, వైర్ లెస్ సీసీ కెమెరాలు మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, డీసీపీ రాజేష్ చంద్రతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు.ప్రజలుకు మంచినీరందించాలనే ఉద్దేశంతో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ఒక్క సీసీ కెమెరా పదిమంది పోలీసులతో సమానమని తెలిపారు.రాష్ట్రంలో రెండో గ్రామంగా వైర్ లెస్ టెక్నాలజీ తో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారన్నారు.ఈ గ్రామాన్ని రాష్ట్రంలోని అన్ని గ్రామాలు ఆదర్శంగా తీసుకుని టెక్నాలజీ ఉపయోగించుకుని కెమెరాలు బిగించి, నేరరహిత సమాజం వైపు ముందడుగు వేయాలని సూచించారు. ఆలేరు నియోజకవర్గంలో అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.ఎన్నికల వరకే రాజకీయ పార్టీలు అని, ఆ తర్వాత గ్రామంలోని ప్రజలు అందరూ ఏకమై గ్రామాభివృద్ధి వైపు కృషి చేయాలన్నారు. రైతు రుణమాఫీతో తెలంగాణ రైతు కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొందన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద కందుకూరు మాజీ సర్పంచ్ భీమగాని రాములు, కర్రే వీరయ్య, ఎడ్లరాంరెడ్డి,పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నమిలె రామచందర్, ఈదులకంటి భాస్కర్, కానుగు బాలరాజ్‌గౌడ్, భరత్‌గౌడ్ అధికారులు, ఏసీపీ, సీఐలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





చౌటుప్పల్ మున్సిపాలిటీ అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా స్వామిగౌడ్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఆదివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సంఘం సమావేశం నిర్వహించారు.అనంతరం సంఘం నూతన అధ్యక్షునిగా పట్టణకేంద్రానికి చెందిన పేరేపల్లి స్వామిగౌడ్‌ను నియామకం చేస్తూ ఆ సంఘం నాయకులు ఉత్తర్వుపత్రాలను స్వామిగౌడ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డివిజన్ అధ్యక్షులు ఊదరి వెంకటేశ్‌మహాజన్, నాయకులు బోయ రామచందర్, ఊదరి నర్సింహా, దొనకొండ కృష్ణ, గ్యారసుధాకర్, బద్రి గాలయ్య, బోయలింగస్వామి, చింతల సుదర్శన్, కాటేపల్లి శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, నర్సింహా పాల్గొన్నారు.

రామన్నపేటకు మంజూరైన సబ్‌కోర్టును ప్రారంభించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రంలో హైకోర్టు జీవో 50 ప్రకారం మంజూరైన సీనియర్ సివిల్ కోర్టు (సబ్ కోర్టు)ను రామన్నపేటలో వెంటనే ప్రారంభించాలని, మంజూరైన కోర్టును వేరే ప్రాంతానికి తరలించాలనే ఆలోచన సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి అన్నారు. స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రామన్నపేట గతంలో తాలూకగా, నియోజకవర్గ కేంద్రంగా ఉండేదన్నారు.నియోజకవర్గ స్థాయి కార్యాలయాలన్ని ఉండి ప్రజలకు సేవలందిస్తున్నాయన్నారు.1982 నుండి సుమారుగా 42 సంవత్సరాలుగా అనేక మంది ప్రజలకు జూనియర్ సివిల్ కోర్టు ఉండి సేవలందిస్తుందని, అదనపు కేసులు పెరగడంతో ప్రజల అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం, అధికారులు జీవో 50 ప్రకారం రామన్నపేటకు సీనియర్ సివిల్‌కోర్టు (సబ్ కోర్టు) ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.కోర్టు భవనాల నిర్మాణం కోసం రెవెన్యూ శాఖ ఐదెకరాల భూమిని కూడా సేకరించి ఇచ్చిందన్నారు.వాటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసిందన్నారు.మంజూరైన సబ్‌కోర్టును రామన్నపేటకు కాకుండా చౌటుప్పల్‌కు మార్చాలని ముఖ్యమంత్రికి కొంత మంది నాయకులు, ప్రజాప్రతినిధులు వినతిపత్రం ఇవ్వడమే కారణమన్నారు.ఇప్పటికే మంజూరైన దానిని అడ్డుకోవడానికి ఎలా ప్రయత్నం చేస్తారని ప్రశ్నించారు.ఇప్పటికే ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు తరలిపోతున్నాయని ప్రజలు ఆవేదనలో ఉన్నారని తెలిపారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు చొరవ చూపి సబ్‌కోర్టు ఏర్పాటుకు సహకరించి ప్రారంభించాలన్నారు. రామన్నపేటకు మంజూరైన కోర్టును చౌటుప్పల్‌కు తరలిస్తే మండలంలో మేధావులు, విద్యావంతులు, మండలంలో అఖిలపక్ష పార్టీలను, ప్రజలను సమీకరించి ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య, మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయినిఆనంద్, కూరేళ్ళ నర్సింహాచారి, గాదె నరేందర్, బల్గూరి అంజయ్య, మీర్ ఖాజాఅలి, మండల కమిటి సభ్యులు కందుల హనుమంతు, భావండ్లపల్లిబాలరాజు, కల్లూరి నగేష్, గన్నెబోయిన విజయభాస్కర్, వేముల సైదులు తదితరులు పాల్గొన్నారు.



30న సీపీఐ(ఎం) జిల్లాస్థాయి ప్లీనరీ సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈ నెల 30వ తేదీన జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో, సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు, ప్లీనరీని విజయవంతం చేయాలని, సీపీఐ(ఎం) ఆలేరు మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ పార్టీ సభ్యులకు పిలుపునిచ్చారు.మండలంలోని తూర్పుగూడెం గ్రామంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఈ ప్లీనరీలో చర్చిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ సభ్యులు హాజరై ప్లీనరీని విజయవంతం చేయాలని కోరారు.



'చలోఢిల్లీ'వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయినిభరత్ ఆధ్వర్యంలో ఆగస్టు 6 ,7వతేదీల్లో పలు బీసీ డిమాండ్ల సాధన కోసమై చేపట్టిన హలో బీసీ,చలో ఢిల్లీ కార్యక్రమ వాల్ పోస్టర్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయిని భరత్, సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవరకొండ నరేష్‌చారి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి వాసం సురేష్, రాష్ట్ర నాయకుడు వాసం సాంబయ్య, సంజుకుమార్, గ్రేటర్ హైదరాబాద్ యూత్ అధ్యక్షులు కుళ్ళ సతీష్,ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంపత్‌యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు ఆవునూరి సతీష్ మహిళా నాయకులు చిత్తారి రజిత, శ్రీలత, సాగరిక, ఆలేరు మండల్ బహదూర్‌పేట్ గ్రామ మాజీ సర్పంచ్ కూళ్ల నరసింహులు,రాష్ట్ర యూత్ ఇన్‌చార్జ్ నాగరాజు, చారి, శివ, కిరణ్,రాజు పాల్గొన్నారు.

ధర్మోజిగూడెంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993-1994 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జయ గార్డెన్‌లో ధర్మోజి గూడెం పదవ తరగతి చదివినటువంటి విద్యార్థిని విద్యార్థులు 30 సంవత్సరాలు సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 30 ఏండ్ల కింద చదువు నేర్పిన గురువులు పాండురంగ విట్టల్,అంజయ్య,ప్రసాద్ రావు,రంగారావు, ధనంజయ,ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మేము చదువు చెప్పినటువంటి విద్యార్థిని విద్యార్థులు ఈరోజు ఉన్నతస్థితిలో ఉన్నప్పటికీ మాపై ఇంత ప్రేమతో గౌరవం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు దేశానికి రాష్ట్రానికి గ్రామానికి మన తల్లిదండ్రుల పేరును నిలబెట్టే విధంగా మీరు మీ పిల్లలను ఆ విధంగా పెంచి దేశానికి గుర్తింపు తెచ్చే విధంగా తయారు చేయాలని ఉపాధ్యాయులు ఉపదేశించారు.ఈ కార్యక్రమంలో దండ అరుణ్‌కుమార్, బోనకుర్తి కిషోర్,బడుగుజయప్రకాష్,గోషిక కర్నాకర్, ఉడుగు మల్లేష్‌గౌడ్, బాలకృష్ణ, బొబ్బిళ్ళ కాలేశ్వర్,ఉడుగు సత్యం డాకోజి కవిత, గంజి సుమతి, వేముల యమున,అనురాధ, పోలోజి జ్యోతి, పాలకూరల గీత, పోలోజు శ్రీనివాసచారి, గంజి శ్రీహరి, వెంకటేష్,వర్కాల వెంకటేశ్, మల్లేశ్ పాల్గొన్నారు





మాజీ మంత్రి మోత్కుపల్లిని కలిసిన అఖిలపక్ష నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మాజీమంత్రి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మోత్కుపల్లి నర్సింహులును ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు, అఖిలపక్ష కమిటీ నాయకులు హైదరాబాదులోనే ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం జరుగుతున్న ఉద్యమానికి సహకరించాలని కమిటీ తరపున విజ్ఞప్తి చేశారు. మోత్కుపల్లి నర్సింహులు స్పందించి నేను ఆలేరు ప్రాంత సీనియర్ నాయకుడిని,డివిజన్ సాధన కోసం నా వంతు మద్దతు ప్రకటిస్తున్నానని, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ పసుపునూరి వీరేశం, కమిటీ సభ్యులు రాచకొండ జనార్దన్, మొరిగాడి చంద్రశేఖర్,చెక్క వెంకటేష్, కేమిడి ఉప్పలయ్య, ఇక్కిరి సహదేవ్, పద్మ సుదర్శన్, పంగ రవి ,కామెటికరి అశోక్, నంద గంగేష్ ,ఎండి సలీం ,బాంబే రవి తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో గోడును వినిపించిన బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-రాజపేట

అసెంబ్లీలో తమ గోడును వినిపించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ బీర్ల ఐలయ్యకు వీఆర్వోల పక్షాన జిల్లా వీఆర్వోల సంఘం పూర్వ ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణా గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వీఆర్‌ఓ వ్యవస్థ పునరుద్ధరించడం గురించి,వివిధ రకాల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రంలోని అందరూ శాసనసభ్యులకు ఇచ్చిన మెమోరాండంలో భాగంగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య శాసనసభలో గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థలో భాగంగా వీఆర్వో వీఆర్‌ఏ వ్యవస్థలను రద్దుచేసి రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన విషయంపై రెవెన్యూ శాఖ సమస్యలను సభదృష్టికి తీసుకు రావడం ఎంతో ప్రాధాన్యతను సంతరించు కున్నదన్నారు. ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్యకి పూర్వ వీఆర్‌ఓల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



రుద్రమదేవి మరణ శాసనాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో గల రాణి రుద్రమదేవి మరణ శిలాశాసనాన్ని ఆదివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర కుటుంబ సమేతంగా సందర్శించారు. చందుపట్ల గ్రామ చారిత్రక విశేషాలను సవివరంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వివేకానంద యువజన మండలి మాజీ అధ్యక్షులు డాక్టర్ టంగుటూరి సైదులు ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంత జాబితాలో చేర్చాలని,



ప్రాంత అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. రుద్రమదేవి విగ్రహం వద్ద గార్డెన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట ఎంపీఓ పర్వీజ్, గ్రామ కార్యదర్శి సూర్యప్రకాష్, గ్రామపంచాయతీ సిబ్బంది కె వెంకటరెడ్డి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

స్నేహాని కన్న మిన్నా లోకాన లేదురా

- రక్తంతో గీసిన చిత్రపటం బహూకరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



స్నేహానికన్న మిన్నలో కాన లేదురా.! అని తోటి స్నేహితురాలికి రక్తంతో గీసిన చిత్రపటాన్ని జన్మదిన సందర్భంగా బహూకరించిన ఘటన మండల పరిధిలోని మాండ్ర గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్నేహితురాలు నిజామాబాద్‌కు చెందిన గాదపాక శ్రియ. మాండ్ర గ్రామానికి చెందిన గుండు అంజలి. కామినేని మెడికల్ కాలేజీలో మెడిసిన్ చదువుతున్నారు. అంజలి పుట్టిన రోజు సందర్భగా శ్రీయ రక్తంతో అంజ లి చిత్రపటం గీసి బహుమతి అందజేసి స్నేహితురాలు గొప్పతనాన్ని చటింది. అంజలి కుటుంబ సభ్యులు అభినందించారు.

పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లించాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్. రాములు

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ విద్యారంగాన్ని సంక్షోభం నుండి కాపాడాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు అన్నారు. ఆదివారం పట్టణంలో టీఎస్‌యూటీఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో మండలం తొగ్రరాయి హైస్కూల్లో స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయుడుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మేకల సుధాకర్ రావు ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో అరకొరగా విద్యార్థులు ఉన్న సందర్భంలో అంగన్వాడిలో ఒకటో తరగతి నుండి మూడవ తరగతి వరకు విద్యార్థులను కొనసాగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయాన్ని టీఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికుల లేక పారిశుద్ధ్యం మరుగున పడిందని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తరగతి గదులను ఊడ్చుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే స్కావెంజర్ నియామకం చేపట్టాలని కోరారు. ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం సుధాకర్ రావు దంపతులను టీఎస్ యుటిఎఫ్ డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా



కార్యదర్శు లు ఎన్ నాగేశ్వరరావు, శ్రీదేవి, ఆడిట్ కమిటీ సభ్యులు జనార్ధన్, కార్యదర్శి చుండూరు ప్రసాదరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు చందా శ్రీనివాసరావు ,పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డివిజన్లోని అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో వీఆర్ఓల సమస్యల ప్రస్తావనపై హర్షం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

ఇటీవల జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తమ వాణి వినిపించి గత పాలకుల చేతిలో అన్యాయాన్నికి బలైన వీఆర్ఓల సమస్యలపై ప్రస్తావించారని అందుకు మాజీ వీఆర్ఓలు అందరు ఆయనకు



రుణపడి ఉంటారని మాజీ వీఆర్ఓల సంఘం నాయకులు మద్ది వెంకటనర్సిహ్మారెడ్డి, శ్రీరాం రమేష్, టి.శ్రీశైలం, కుక్కల శ్రీనివాస్ హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇటీవల జిల్లాలో ఉన్న పాత వీఆర్ఓలు అంతా కలిసి తమకు న్యాయం చేయాలని, గత పాలకులు చేసిన అన్యాయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసి తమ పరిస్థితులను వివరించారు. అందుకు ఆయన స్పందిస్తూ కచ్చితంగా అసెంబ్లీలో ప్రస్తావిస్థాననీ హామీ ఇచ్చిన మాట ప్రకారం తమ సమస్యల్ని అసెంబ్లీలో ప్రస్తావించి, స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సైతం తీసుకెళ్లినందుకు, జిల్లాలో ఉన్న పాత వీఆర్ఓలు అందరు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు రుణపడి ఉంటామని తెలుపుతు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మళ్ళీ వీఆర్ఓ వ్యవస్థలను పునరుద్ధరించి, మళ్లీ పాతస్థానం కల్పించేందుకు కృషి చేయాలని, మరోసారి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

ఆర్కే ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి పట్టణంలోని ఆర్కే ఆస్పత్రి ఆధ్వర్యంలో పట్టణశివారులో ఉన్న



స్వర్ణగిరి ఆలయంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం డాక్టరు రాజకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని రాష్ట్ర ఆర్టీసీ ఎండి సజ్జనార్, రాష్ట్ర కార్పోరేషన్ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి, భువనగిరి ఆర్డీవో అమరేందర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా 200 మందికి ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు.అనంతరం మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ చైర్మెన్ మురళీకృష్ణ, గోపీకృష్ణ పాల్గొన్నారు.

ఆశావర్కర్లను విస్మరించిన ప్రభుత్వం

- శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి చెరుకు ఏకలక్ష్మీ

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఆశా వర్కర్లను విస్మరించిందని శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి చెరుకు ఏక లక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతన చట్టం లేదని తెలిపారు. ఇందుకు గాను ఫిక్స్ వేతనం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం ఇస్తానని మేనిఫెస్టోలో ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం వారికి ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదని విమర్శించారు. వారికి బడ్జెట్ కేటాయించినప్పటికి కోడి గుడ్ల బిల్లులు మెనూ చార్జీలు ఇవ్వకపోవడంతో అప్పులతో కూరుకుపోయిన మధ్యాహ్న భోజన కార్మికులను కాపాడాలని కోరారు. అంగన్వాడీలకు ,చిన్నపిల్లలు రక్తహీనతకు గురికాకుండా ఉండేందుకు గాను బాలింతలకు పౌష్టికాహారం అందించాలని పేర్కొన్నారు. గర్భిణీ స్త్రీలు రక్తహీనతకు గురికాకుండా చూడాలని తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంగన్వాడి వర్కర్స్‌కు ఎలాంటి ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేదని విమర్శించారు. కాగా విద్యారంగాన్ని బలోపేతం చేస్తానంటున్నారు కానీ అందులో పని చేసే కార్మికులను మాత్రం విస్మరించారని పేర్కొన్నారు. వారికి ఎలాంటి ఫిక్స్ వెతనం లేదని అదేవిధంగా పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం గాని రిటైర్మెంట్ బెనిఫిట్ గాని కల్పించకుండా వారిని చిన్న చూపు చూస్తున్నటువంటి పరిస్థితి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని విమర్శించారు. ఇందుకు గాను ఆశా వర్కర్లకు కనీస వేతన చట్టం కలిపించి ఫిక్స్ వేతనంతో పాటు మధ్యాహ్నం భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

యాదగిరిగుట్టలో టూరిజంను అభివృద్ధి చేస్తాం



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్టలో టూరిజంను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మెన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఆయన కుటుంబసమేతంగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని శ్రీ లక్ష్మీనారసింహస్వామిని కోరుకున్నట్టు తెలిపారు. యాదగిరిగుట్ట పరిసర ప్రాంతాల్లో టూరిజాన్ని మరింతవేగంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.కొండపైన ఉన్న హరితహోటల్‌ను కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు.హరిత హోటల్‌లో మొత్తం 30 రూములు ఉండగా 15 రూములను వాడుతున్నట్లు మిగతా 15 రుములు వాడుకలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మూడు నెలలలోపే పనులన్ని పూర్తి చేసి 30 రూములను అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. యాదగిరిగుట్టలో టూరిజనికి సంబంధించి నాలుగెకరాల భూమి ఉందన్నారు. దానిని కూడా భక్తులకు సౌకర్యాల కోసం అభివృద్ధి చేస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి కొలనుపాకకు కూడా అవసరమైన నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తామని తెలిపారు.

ఎస్సై నాగులఉపేందర్‌కు సత్కారం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన ప్రజా సేవ సమితి సభ్యులు ఆదివారం రాజపేట సబ్ఇన్‌స్పెక్టర్‌గా వచ్చిన నాగుల ఉపేందర్ యాదవ్‌ను ప్రజా సేవ సమితి



బృందం కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, మాటూరి శ్రీనివాస్ గౌడ్, ఉప అధ్యక్షులు దిడ్డిగ రమేష్, జెనరల్ సెక్రెటరీ పోతరాజు శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మటూరి బాలరాజు , కో ఆర్డినేటర్ ఘనపురం శ్రీకాంత్, మాటూరి వెంకటేష్‌గౌడ్, యాదారి సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ గుండ్ల వెంకటేశ్‌గౌడ్‌కు స్వాగతం పలికి సన్మానం చేసారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది, సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు. చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలో ప్రజా సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలను తెలుసుకున్న ఎస్సై వారిని అభినందించారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాంకు ఘననివాళి

నవతెలంగాణ-రాజపేట

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి పురస్కరించుకొని రాజపేటలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఏర్పాటుచేసిన బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశం దాచేపల్లి రాజు అధ్యక్షతన జరుగగా పాశం భాస్కర్ పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్‌గౌడ్, ఎల్బీనగర్ ప్రబారి ఏసీరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఆలేరు ఇన్‌చార్జి కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనునాయక్,బీజేపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర, మాజీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, ఓబిసి సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, పొన్న సంతోష్, జన సిద్దులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం చల్లురు గ్రామానికి చెందిన కీర్తి గౌరయ్య ఇటీవల చనిపోగా కుటుంబాన్ని ప్రజాసేవ సమితి ఆదివారం పరామర్శించి, కుటుంబానికి సేవాసమితి ద్వారా 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమానికి ప్రతినిధులుగా ప్రజా సేవ సమితి అధ్యక్షులు, మాటూరి శ్రీనివాస్ గౌడ్, ఉప అధ్యక్షులు దిడ్డిగా రమేష్, జెనరల్ సెక్రెటరీ పోతరాజు శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మటూరి బాలరాజు, కో ఆర్డినేటర్ ఘనపురం శ్రీకాంత్, మాటూరి వెంకటేష్ గౌడ్, యాదాద్రి సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా 10 టీవీ రిపోర్టర్ గుండ్ల వెంకటేశ్ గౌడ్, సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

జనావాసాలకు దూరంగా డంపింగ్‌యార్డును ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మోత్కూర్

జనావాసాలకు దూరంగా డంపిగ్‌యార్డ్‌ను ఏర్పాటు చేయడంతో పాటు బురదమయంగా మారిన రోడ్లను, వెంటనే బాగు చేయాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్ కోరారు.ఆదివారం మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామకమిటీ



సమావేశం నిర్వహించారు.పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్‌ను, గ్రామంలోని రోడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని కొత్త ఊరికి, పాత ఊరికి, మధ్యన ఎర్రగుంటలో చెత్తను, డంపింగ్ చేయడంతో, వర్షాకాలం కావడంతో, వచ్చి పోయేవారికి దురవాసనతో పాటు, దోమలు ఎక్కువ అయ్యే ప్రమాదం ఉందన్నారు.కోతులు, కుక్కలతో, రోడ్డు ద్వారా, వచ్చి పోయే వారికి ఇబ్బందిగా మారాయన్నారు.మొన్న కురిన వర్షాలకు, పాతఊరు ఎస్సీవాడ నుండి మెయిన్‌రోడ్డుకు వెళ్లే దారిలో శ్మశానవాటికకు ముందు బురదమయమై నడచి పోలేని పరిస్థితి ఉందన్నారు.వెంటనే అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికై చర్యలు చేపట్టాలని కోరారు.కొత్తకాలనీలో అంతటి పరమేష్ ఇంటి నుండి చివరి వరకు సీసీరోడ్డు వేయడంతో పాటు వీధిదీపాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలడుగు గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆగిఉన్న వాహనాల్లో పెట్రోల్, బ్యాటరీలు చోరీ

నవతెలంగాణ-చిలుకూరు

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో సీతారాంపురం ఎస్సీ కాలనీ వద్ద ఆగి ఉన్న వాహనాలలో పెట్రోల్ డీజిల్ బ్యాటరీలు దొంగిలించిన ఘటన ఆదివారం వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో కొంతమంది వాహనాలు బయటపెట్టి ఇంట్లో నిద్రిస్తుండగా రాత్రి సమయాలలో గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోలు దొంగలించినట్లుగా తెలిపారు. మండలంలోని సీతారాంపురం ఎస్సీ కాలనీ వద్ద ఆగి ఉన్న లారీలలో బ్యాటరీ తీశారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం స్పందించి వెంటనే గుర్తుతెలియని దొంగలను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.

గ్రామకంఠం భూమి కబ్జా పట్ల చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిలుకూరు

గ్రామకంఠం భూమిని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జెర్రీ పోతుల గూడెం గ్రామ కార్యదర్శి రెడ్డి బోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జెర్రీ పోతుల గూడెం గ్రామంలో గ్రామ కంఠానికి సంబంధించిన 26 గుంటల భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమన చేసుకోవడం జరిగినదని గతంలో పలుమార్లు ప్రభుత్వ ఆదేశాల మేరకు కబ్జా చేయవద్దని చెప్పినా నోటీసులు ఇచ్చినా సదురు వ్యక్తిలో మార్పు రాలేదని తెలిపారు. గ్రామానికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు ప్రోత్సలంతోనే ఇలా చేస్తున్నారన్నారు. ప్రస్తుతం 26 కుంటల భూమిని సాగు చేసి వరి నాట్లు వేయడానికి వెళుతుండగా అడ్డగించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం సదర వ్యక్తిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపినట్లుగా తెలిపారు.

ఫొటోటెక్ ఎగ్జిబిషన్‌కు తరలిన ఫొటోగ్రాఫర్లు

నవతెలంగాణ-కోదాడరూరల్

హైదరాబాదులోని కేబీఆర్ కన్వెన్షన్‌లో జరుగుతున్న ఫొటోటెక్ ఎగ్జిబిషన్‌కు ఆదివారం పట్టణం నుండి ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రాఫర్లు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫొటోగ్రాఫర్లు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని వృత్తిలో రాణించాలన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ప్రముఖ అంతర్జాతీయ కంపెనీల ఆల్బమ్ డిజైనింగ్ మోడల్స్, ఫొటో, వీడియో కెమెరా పరికరాలు లైటింగ్ కు సంబంధించిన ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లు జెమినీ నరేష్ సప్తగిరి, లక్ష్మణ్, నరేష్, ఉపేందర్, స్వామి, వర్మ, సాదిక్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఇండ్లను కోల్పోయిన మూడు బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం పరామర్శించారు.మందనపల్లి గ్రామంలో రెండు ఇండ్లు విద్యుత్ షాక్‌తో దగ్ధం కావడంతో బాధితులైన జువ్వగాని పారిజాత భాస్కర్‌గౌడ్,కోటగిరి పుష్పమ్మ కుటుంబాలను,అదే గ్రామంలోని మావూరం కృష్ణారెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా కుటుంబాలను పరామర్శించారు. కాలి పోయిన ఇండ్లను పరిశీలించి ఆర్థిక సాయం అందజేశారు.ప్రభుత్వం నుండి కూడా సహాయం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్, ఎంపీటీసీ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరాజు, ఎజాజు పాల్గొన్నారు.



కాంగ్రెస్ హయాంలో పెరికలకు ప్రత్యేక స్థానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

పెరిక కులస్తులు అన్ని రంగాల్లో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఇప్పటివరకు ఏ పార్టీ పెరిక కుల కార్పొరేషన్ విషయంలో పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించడం హర్షనీయమని పెరిక కుల కార్పొరేషన్ సాధకులు, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని పెరిక కుల జిల్లా కార్యాలయ భవనంలో నల్లగొండ జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులు ముత్తినేని శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెరిక కుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో తనకు చైర్మన్ అయ్యే అవకాశం వచ్చింది అన్నారు. పెరికకుల సంఘం జిల్లా అధ్యక్షుడు ముత్తినేని



శ్యాంసుందర్ మాట్లాడుతూ పెరికకుల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అనంతరం రాష్ట్ర వికలాంగుల కోపరేటివ్ చైర్మన్ ముత్తినేని వీరయ్యను నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ లను పూలమాలలు, శాలువాలు, మెమెంటోళ్లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరిక కుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వలిశెట్టి సత్యనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు కోట మల్లికార్జున రావు, రాష్ట్ర పెరిక హాస్టల్ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, సంఘం నాయకులు దాసరి మల్లేశం, వీర రాఘవులు, నెమ్మని కాంతారావు, సముద్రాల నారాయణ, గోవర్ధన్, వెంకటరమణ, సత్యం, నాగభూషణం, పాండు, సుజాత, స్వప్న, స్వరూప పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్ల కోరారు. ఆదివారం స్థానికంగా ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ సమావేశం డివిజన్ అధ్యక్షుడు మూడవ జగన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో రాకముందు విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారని చెప్పారు. స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో విడుదల చేస్తామని, విదేశీ విద్యకు సహకరిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకుల పాఠశాలలో సర్వేలో నిర్వహించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలకు ఒక ఆర్సివో ఉండడం వల్ల పాఠశాల పర్యవేక్షణ ఇబ్బందికరంగా మారిందని ఏ జిల్లా ఆ జిల్లాకు ప్రత్యేకమైన ఆర్‌సిఓలను కేటాయించాలని డిమాండ్ చేశారు.గురుకుల పాఠశాలలో విద్యార్థుల సమస్యలపై ఆగస్టు ఒకటి నుంచి తొమ్మిదో తేదీ వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్, జిల్లా కమిటీ సభ్యులు ధీరవత్ వీరన్న, సంపత్, ప్రసన్న పాల్గొన్నారు.

సత్తయ్య ఆశయసాధనకు కృషి చేసినప్పుడే నిజమైననివాళి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దూసరి సత్తయ్య ఆశయ సాధన కోసం కృషి చేసినప్పుడే నిజమైన నివాళులర్పించినట్లు అవుతుందని ఆ పార్టీ మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో శనివారం రాత్రి, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు జూకంటి పౌల్ అధ్యక్షతన దూసరి సత్తయ్య వర్ధంతి సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ దూసరి సత్తయ్య భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పనిచేశారన్నారు. దొరల పాలన



అంతం కోసం ఏసీ రెడ్డి నాయకత్వంలో ఎర్రజెండా భుజాన పెట్టుకుని, సమాజ మార్పు కోసం తనదైన శైలిలో కమ్యూనిస్ట్ ఉద్యమాలలో పాల్గొన్నారన్నారు. గుండ గూడెం గ్రామంలో పేదల పక్షాన కొట్లాడి ఇండ్ల ప్లాట్లు ఇప్పించడంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడంలో ప్రత్యేక అధికారులు శ్రద్ధ చూపాలని, పారిశుద్ధ్యం , మంచి నీటి సమస్యలను పరిష్కరించాలని, గ్రామాలలో కోతులు, కుక్కల బెడద ఎక్కువగా ఉంది అని, వాటి నుండి ప్రజలకు రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దూసరిమల్లమ్మ, మాజీ సర్పంచ్ దూసరి విజయ, ఆంజనేయులు, మురళీ, చెక్కిళ్ళ ఉపేంద్ర, కోల సదానందం, శ్రీరాములు, మిట్ట భిక్షపతి,బింగి చంద్రయ్య, వెంకటేష్, జూకంటి విజయ లక్ష్మి, మాధవ రెడ్డి, అలేటి శ్రీను, హనుమయ్య, ఉప్పలస్వామి, సమీరాభేగం, లక్ష్మి, చంద్రయ్య, రంజిత్ మెహబూబ్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

యువత సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూర్యాపేట రూరల్ సీఐ సురేందర్ రెడ్డి అన్నారు. ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పీజీఎఫ్ నర్సింగ్ కళాశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాబృందంతో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణకు పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్, కాలేజ్‌లో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బాలు నాయక్, కాలేజీ ప్రిన్సిపల్ జ్ఞానప్రకాషమ్మ పోలీస్ సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ సుదర్శన్, మహిళా హెడ్ కానిస్టేబుల్ శివనాగపాని, కానిస్టేబుల్ ఉమా మహేశ్వర్, హోంగార్డు సైదులు కళాబృదం ఇంచార్జ్ యల్లయ్య, గోపి, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున పాల్గొన్నారు.

మాదిగలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే దేశ ప్రధాని మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆగస్టు 6న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే వంగపల్లి దీక్ష కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజక వర్గ ఇన్చార్జి బొజ్జ పరశురామ్,కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి పోలంపల్లి శ్రీనివాస్, పిడమర్తి సంపత్, పిడమర్తి శ్రీకాంత్, శివ, ప్రేమ్ కుమార్, బి రాజు, గణేష్, సన్నీ, కనుకు ప్రవీణ్, చాగంటి మురారి, రోహిత్, డి వెంకటరమణ, ఒగ్గు మంజు పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన సిల్క్‌నగర్‌కాలనీకి చెందిన బిర్రు చంద్రయ్య అనారోగ్యంతో మరణించగా కుటుంబాన్ని ఆదివారం పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించారు.50కిలో బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలికి చేయూత కన్వీనర్ డాక్టర్ చింతకింది మురారి, సభ్యులు వంగరి శివకుమార్, చిక్క శ్రావణ్‌కుమార్, బేతి బాలరాజు, సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు, చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షునిగా మోటె సత్తయ్య

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ మోటె సత్తయ్యను యాదాద్రి భువనగిరి జిల్లా పీఆర్‌టీయూటీఎస్ గౌరవ అధ్యక్షునిగా నియామకం చేస్తూ ఆదివారం మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ఆ సంఘం జిల్లా అధ్యక్షులు జాలిగామ రామ్మోహన్‌రావు, ప్రధానకార్యదర్శి ధర్మారపు వెంకటయ్యలు ఉత్తర్వుపత్రాలను సత్తయ్యకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తయ్య 40 సంవత్సరాలుగా పీఆర్‌టీయు సంఘానికి నాయ కునిగా ఉండి ఉపాధ్యాయులకు అనేక సేవలందించారని తెలిపారు. తన నియామకానికి



సహకరించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.కమలాకర్‌రావు, ఎమ్మెల్సీ కూర రఘోత్తమరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

లతీఫ్‌ను పరామర్శించిన దైద రవీందర్

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎస్కే లతీఫ్ ఇటీవల గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ లతీఫ్‌ను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

5

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట

యాదాద్రిభువనగిరి

సోమవారం | జులై 29, 2024 | www.navatelangana.com

ఘనంగా అనగాష్టమి వ్రతములు



నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఆషాడ మాస అష్టమి సందర్భంగా పట్టణంలో రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలో ఆదివారం శ్రీ అనగాష్టమి వ్రతము లను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నాగ సాయి, దత్తాత్రేయ విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తుల సామూహికంగా వ్రతములు చేశారు. పెద్ద ఎత్తున దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఆలయ అధ్యక్ష కార్యదర్శులు గుండ శ్రీనివాస్, గుడుగుంట నరేందర్, మట్టయ్య, సోమన్న, పందిరి సత్యనారాయణ, జగన్నాథ రావు, జానకి రాముడు, రవి, కిరణ, అరుణ, భాగ్యలక్ష్మి పద్మ చంద్రకళ, కళ్యాణి, భవాని శారద తదితరులు పాల్గొన్నారు.

చేరాల ప్రకాష్‌కు అమెరికన్ విస్డం పీస్ యునివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

కళా, సేవా, సాహిత్యరంగంలో విశేష కృషి చేస్తున్నందుకుగాను భూదాన్‌పోచంపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు, జానపద గాయకుడు, రచయిత చేరాల ప్రకాష్‌కు రెండో గౌరవ డాక్టరేట్ లభించింది. తమిళనాడులోని పాండిచ్చేరికి చెందిన అమెరికన్ విస్డం పీస్ యునివర్సిటీ ఆయన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆదివారం పాండిచ్చేరి లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా ఆయన ఈ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవతో పాటు కళా సేవ చేస్తున్నందుకు నన్ను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందజేసినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయం అకాడమీ ఫౌండర్ బి.బాబువిజయన్, తమిళనాడు ఎక్స్ ఎమ్మెల్యే కేపీ.మనోకరన్, రిటైర్డ్ జడ్జి డాక్టర్ జె హరిదాస్, డాక్టర్ ఎస్.జ్ఞానశేఖర్, డాక్టర్ కుమార్‌గురు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎస్.రవిచంద్రన్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు పైపైకి...

- కొనలేమంటున్న సామాన్యులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



పెరిగిన నిత్యావసర సరుకులు ధరలతో పాటు కూరగాయల ధరలు సైతం పెరుగుతుండడంతో 500 రూపాయలు మార్కెట్కు తీసుకెళ్లిన సంచి నిండడం లేదని విని యోగదారులు వాపోతున్నారు. రోజువారీగా కూరగాయలు ప్రతి సామాన్యుడి ఇంట్లో కిలో వరకు ఉపయోగిస్తారు. 60 రూపాయల నుండి రూ.120 నుండి రూ.140 వరకు ధర మార్కెట్‌లో పలుకుతుండడంతో మధ్యతరగతి, సామాన్య ప్రజలు బతికేది ఎలా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన రవాణాచార్జీలతో కూరగాయల రేట్లు సైతం పెరుగుతూనే ఉన్నాయి. మరి రైతు గిట్టుబాటు ధర లభిస్తుందా అంటే అది లేదు.

మార్కెట్లో కూరగాయల ధరలు ఇలా..

బెండకాయ హోల్ సేల్ 50 , రిటైల్ 80 రూపాయలు,కాకరకాయ హోల్‌సేల్ రూ.50 ,రిటైల్ రూ.80, వంకాయ హోల్‌సేల్ రూ. 50 రిటైల్ రూ.80, చిక్కుడుకాయహోల్‌సేల్ రూ.80, రిటైల్‌ధర రూ.120, క్యాప్సికం హోల్‌సేల్ ధర రూ.80, రిటైల్ ధర రూ.120,దోసకాయ హెూల్సేల్ 30, రిటైల్ 40, పచ్చిమిర్చి హెూల్సేల్ 60 ,రిటైల్ 80, ఆలుగడ్డ హెూల్సేల్ 40, రిటైల్ 60, బీరకాయ హోల్‌సేల్ రూ.40 రిటైల్ ధర రూ.60 ఉంది.క్యారెట్, బీట్రూట్ హోల్‌సేల్ రూ.60, రిటైల్ ధర రూ. 80, దొండకాయ హోల్‌సేల్ రూ.60, రిటైల్ ధర రూ.80 ఉంది.సొరకాయ, ఆనపకాయ హోల్‌సేల్ ధర రూ.30 , రిటైల్ రూ.40, దొడ్డు మిర్చి హోల్ సేల్ రూ.60, రిటైల్ ధర రూ.80 ఉంది. దాసరి బుడంకాయ హోల్‌సేల్ రూ.40, రిటైల్ రూ.60,చామగడ్డ హోల్‌సేల్ రూ.40 , రిటైల్ 60, బూడిద గుమ్మడికాయ ఒకటి 50 రూపాయలు, గోగిపువ్వు ఒక కేజీహోల్‌సేల్ రూ.60, రిటైల్ 80, పాలకూర, చుక్కకూర, పుదీనా, గంగవాయల్ కూర, తోటకూర, మెంతికూర, కోతిమీర, పుంటికూర, పది రూపాయలకు రెండు కట్టాలు కూరగాయల దుకాణదారులు, అమ్మకాలు నిర్వహిస్తున్నారు. మటన్,చికెన్ రేట్లకు పోల్చుకుంటే కూరగాయల రేట్లు ధరలు, తక్కువగా కావాలని వినియోగదారులు కోరుకుంటున్నారు. ఉల్లిగడ్డ తోపుడుబండ్లపై రూ.100కు మూడు కిలోల చొప్పున విక్రయిస్తున్నారు. మునక్కాయలు హోల్ సేల్ రూ.80, రిటైల్ కేజీ రూ.120 ఉల్లిగడ్డ కేజీ రూ.50 అల్లం, ఎల్లిగడ్డ కలిపి 150 రూపాయలు, కిరాణా షాపులలో అయితే 200 చొప్పున అమ్ముతున్నారు. పెరిగిన ధరల కారణంగా పెట్టుబడి పెరిగిపోతుందని అమ్మకందారులు వాపోతున్నారు.

నిజంగా జర్నలిస్టులది దుర్భరజీవనమే

- జర్నలిస్టుల గురించి అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కూనమనేనికి కృతజ్ఞతలు
- రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరుగు వెంకటేశ్

నవతెలంగాణ-రామన్నపేట



గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టుగా పనిచేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టు జీవితం నిజంగా దుర్భరమేనని, అసెంబ్లీలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ప్రస్తావించిన ప్రతి వాక్య అక్షర సత్యాలని రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరుగు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి రమేష్ అన్నారు.ఆదివారం మండలకేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడారు.ఉద్యోగాలు, ఉపాధి అవకా శాలు లేక దశాబ్దాల తరబడి వివిధ దినపత్రికలలో పనిచేస్తున్న వారి జీవితాలు ఎదుగు, బొదుగు లేకుండా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆదుకుంటామని గత ప్రభుత్వాలు ఎన్నో హామీలు ఇచ్చి ఆరుబాట ప్రచారాలు చేసుకొని విస్మరించాయని విమర్శించారు. నివాసం ఉండడానికి సరైన ఇండ్లు లేక ఎలాంటి వసతులు లేని గృహాలలో జీవనం సాగిస్తున్నారని, అనేకమంది అద్దె ఇంట్లో ఉన్నారన్నారు.ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే ఇక వారి పరిస్థితి ఆగమాగమేనని, వారి కుటుంబాలు రోడ్డు మీద పడాల్సిందేనని తెలిపారు. ఇప్పటికైనా కొత్తగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుభూతి వ్యవహరించి ప్రత్యేక సంక్షేమ పథకాలు తీసుకురావాలని కోరారు. విలేకరుల జీవనస్థితి గతులను, వారు ఎదుర్కొంటున్న బాధలను, కష్టాలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కూనమనేనికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కనతాల శశిధర్‌రెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు ఎండి.గౌస్, కుక్కుడాల మహేందర్‌రెడ్డి, లవణం ఉపేందర్, జింక శ్రీనివాస్, తెల్పురి మల్లేశం, బత్తుల గణేష్, ముత్యాల రమేష్, అప్పం చెన్నకేశ్వర్, మట్టెదొన్న నర్సింహ తదితరులు ఉన్నారు.

నా ప్రతికష్టం, బాధలోనూ వెన్నంటే ఉన్న నాయకులు వెంకటరాజారెడ్డి



- ఎమ్మెల్యే వేముల వీరేశం
- రామన్నపేట పట్టణాన్ని సుందరీకరిస్తా

నవతెలంగాణ-రామన్నపేట

నా ప్రతి కష్టంలో, బాధల్లో, అడుగులో నా వెన్నంటే ఉన్న నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం స్థానిక జేపీగార్డెన్‌లో రాజారెడ్డి చేత ఎమ్మెల్యే వేములవీరేశం కేక్ కట్ చేయించి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు, కాంగ్రెస్ నాయకులు పుట్టినరోజును పండుగులా జరుపుకున్నారు.అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ నా వెన్నంటే ఉండి నాకోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తలను, నాయకుడిని, అభిమానిని ఆదుకుని, కాపాడుకునే గురుతర బాధ్యత నాపై ఉందని, అది ఎన్నటికీ విస్మరించినన్నారు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చి 8 నెలలవుతుందని, మూడు, నాలుగు నెలలు ఎన్నికల కోడ్ తోనే పోయిందని, మిగతా 4 నెలలు 6 గ్యారంటీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం ప్రత్యేక దృష్టి సాధించారన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ప్రతినెల 7వేల కోట్ల రూపాయల వరకు వడ్డీలు కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.అన్నింటిని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. విద్యుత్, నీటిపారుదల శాఖలన్నింటిని ధ్వంసం చేశారని ఆరోపించారు.బీఆర్ఎస్ ప్రతిపక్షంలో కూర్చుని జీవించుకోలేక విషం కక్కుతున్నారని ఆరోపించారు. రామన్నపేట పట్టణాన్ని సుందరీకరిస్తానని తెలిపారు.భువనగిరి-చిట్యాల రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా, రామన్నపేట నుండి అమ్మనబోలు వరకు డబుల్ లైన్‌రోడ్‌గా అభివృద్ధి చేస్తానన్నారు. రామన్నపేట నుండి కక్కిరేణి, చౌటుప్పల్, వెల్లంకి నుండి ఎలిమినేడు రోడ్లను నిర్మిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి గ్రామానికి ఒక రోజు మండల స్థాయి అన్ని శాఖల అధికారులతో వచ్చి అందరి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మదర్‌డెయిరీ మాజీ చైర్మెన్ గంగుల కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పున్న రమేష్, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు గాదె శోభారాణి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరోద్దీన్, నాయకులు మాడూరి జ్యోతి రామచంద్రరావు, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎండి రెహాన్, బత్తుల కృష్ణగౌడ్, గుత్తా నర్సింహారెడ్డి, కూనూరు సాయికుమార్‌గౌడ్, ఆకవరపు మధుబాబు, ఎం డి అక్రమ్, రామిని రమేష్, తాళ్లపల్లి సత్తిరెడ్డి, మోటే రమేష్, బోక్క పురుషోత్తంరెడ్డి, కడమంచి సంధ్య, ముత్యాల సుజాత, గేగ్గెలపల్లి యాదిరెడ్డి, గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పనులు త్వరగా పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజి ఇతర అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని మున్సిపల్ చైర్మెన్ బుర్రీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం డ్రెయినేజీ పనులను పరిశీలించి మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశానుసారం కౌన్సిలర్లు గోల రాములమ్మ గణేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని 19వ వార్డు శ్రీనగర్ కాలనీ ఎన్జీవోస్ కాలనీ, నందీశ్వర కాలనీ, ప్రాంతాలలో అభివృద్ధి పనులను పరిష్కరించారు. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వచ్చే 8 నెలల కాల వ్యవధిలో అండర్ గ్రౌండ్ పనుల అనంతరం సీసీ రోడ్స్ వేయడం జరుగుతుందని, ప్రజల సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా డ్రైనేజి నిర్మాణ పనులు పూర్తయిన కాలనీవాసులు చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డిని సన్మానించారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ నల్గొండ పట్టణంలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి 19వ వార్డు ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కోమటిరెడ్డి సమీ రెడ్డి, యడవల్లి అంజయ్య, వెంకట్ రెడ్డి,శ్రీనివాస్,సంపత్ నాయుడు, పబ్లిక్ హెల్త్ ఏఈ నాగ ప్రసాద్, ఇంజనీర్ చక్రవర్తి, మున్సిపల్ జవాన్ శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజిత్ నాయుడు, యువకులు శివాజీ, అశ్విన్ నాయుడు, శివ నాయుడు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు

- డీఎస్పీ శివరాం రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నల్లగొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి హెచ్చరించారు. శనివారం రాత్రి నల్లగొండ పట్టణ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేయడంతో పాటుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యపానం సేవించడంతో పాటు రాత్రి సమయాలలో ద్విచక్ర వాహనాలతో రోడ్లపై హల్ చల్ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించే విషయంలో పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు. ఇకపై ప్రతినిత్యం పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగ మద్యపానం చేసే వారిపై నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. ఎక్కడైనా ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి వివరాలను డయల్ 100 ద్వారా సమాచారం ఇస్తే వెంటనే అక్కడకు చేరుకొని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. శనివారం రాత్రి ఇద్దరు సిఐలు, పలువురు పోలీసు సిబ్బందితో 11 బృందాలుగా పట్టణంలో బహిరంగ మద్యపానం సేవిస్తున్న 50 మందిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు వారిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా రాత్రి సమయాలలో ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయడంతో పాటు నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై రోడ్లపై హల్ చల్ చేస్తూ వారి వద్ద నుండి 54 బైక్లను స్వాధీనం చేసుకుని కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సిఐ డానియల్, ఎస్సైలు సందీప్ రెడ్డి, రాజు, శ్రీను పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



చండూరు: లైన్స్ క్లబ్ ఆఫ్ చండూరు సేవ ఆధ్వర్యంలో ఆదివారం చండూరులో గగన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలలో సుమారు వంద మందికి పైగా వివిధ రకాల పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చండూరు అధ్యక్షులు సంగు జానయ్య, కార్యదర్శి లతీఫ్ పాష, కోశాధికారి ఏనుగు వెంకట్ రెడ్డి, ట్రస్మా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, లయన్ క్లబ్ సభ్యులు ఇడికోజు నాగరాజు, కొండమీది లవ కుమార్, రాపోలు జగదీష్ పాల్గొన్నారు.



మూసీ బతుకుచిత్రంపై కవి సమ్మేళనం

భువనగిరిఅర్బన్: పీఎస్ అధ్యయన వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 31న స్థానిక దుంపల మల్లారెడ్డి ట్రస్ట్ భవనంలో మూసి బ్రతుకు చిత్రంపై కవిసమ్మేళనం నిర్వహిస్తున్నామని, దీనికి కవుల, మేధావులు అభ్యుదయవాదులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని పీఎస్అధ్యయన వేదిక కన్వీనర్ కల్లూరి మల్లేశం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏండ్ల తరబడి మూసి కాలుష్యం వల్ల మూసి పరివాహక ప్రాంత ప్రజలు అనారోగ్యాలకు గురవుతూ పశువులు, వ్యవసాయం, పంటలు, ఇతర ప్రజలకు జీవనాధారమైన అనేక అంశాలపై ప్రభావం చూపిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా మూసీ పరివాహక ప్రాంత ప్రజలను ఇబ్బంది పెడుతుందన్నారు.మూసీ కాలుష్యాన్ని నివారించి ప్రత్యామ్నాయంగా కృష్ణ, గోదావరిజలాల సాధనకై ప్రజలను చైతన్యం చేయడం కోసం పోరాటాల్లోకి రాబట్టడం కోసం కవులు కళాకారులు తమ గొంతును వినిపించాలని ఈ నెల 31న జరుగు కవి సమ్మేళనంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

బదిలీ కావాలంటే.. సస్పెన్షన్ కావాలా

తుంగతుర్తి: రాష్ట్ర ప్రభుత్వం బదిలీలను ఆన్లైన్లో వెబ్ ఆప్షన్ల ద్వారా చేపట్టుతుండడంతో అక్రమ మార్గంలో బదిలీ కావాలనే వారికి కష్టాలు తప్పేటట్టు లేదు. దీంతో బదిలీ కావాలంటే సస్పెన్షన్ మార్గంగా కొందరు ఉద్యోగులు తప్పటడుగులు వేస్తున్నారు. దీంతో తాజాగా మండలంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఈ దారినే ఎంచుకున్నట్లు సమాచారం. సస్పెన్షన్ అయిన తర్వాత మూడు నాలుగు నెలల అనంతరం మళ్లీ దరఖాస్తు చేసుకొని నాయకుల అండదండలతో తాము కోరుకున్న మండలానికి వెళ్లొచ్చు కాకపోతే రెండు లేక మూడు నెలలు సస్పెన్షన్ కాల పరిమితితో ఇబ్బంది పడ్డా అనంతరం తాము కోరుకున్న ప్రాంతంలో ఉద్యోగం విధులు సాఫీగా కొనసాగవచ్చు అనే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఉద్యోగంలో సస్పెన్షన్ కావాలంటే ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా పాఠశాల విధులకు ఎగనామం పెడితే అధికారులు సస్పెన్షన్ చేస్తారని ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆ తరువాత రాజకీయ అండదండలతో తాము కోరుకున్న మండలంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించవచ్చని ఈ మూడు నెలలు ఏదో విధంగా కాలం గడుపుతూ ఉంటామని ఉపాధ్యాయులు తమ మిత్రులతో తెలుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో కావాలని సస్పెన్షన్ అయినా వారిని ఎక్కడైతే వీధులకు ఎగనామం పెట్టి సస్పెన్షన్కు గురయ్యారో మళ్లీ అదే ప్రాంతంలో పోస్టింగ్ ఇవ్వాలని మేధావులు కోరుతున్నారు.

గ్రామాల అభివృద్ధిలో దివిస్ పాత్ర అభినందనీయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-వలిగొండ



మండలంలోని వివిధ గ్రామాలలో దీవిస్ ల్యాబరేటరీ లిమిటెడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కొనియాడారు ఆదివారం దివిస్ లేబరేటరీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆరు గ్రామాలైన పైల్వాన్ రెడ్లరేపాక, పులిగిల్ల, గోలిగూడెం, తుర్కపల్లి, గోపరాజుపల్లి, గురునాథ్‌పల్లి గ్రామాలలో ఆర్ఓ ప్లాంట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించడం సంతోషకరమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, దివిస్ ప్రతినిధులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీసెంటర్ ,ప్రభుత్వ కార్యాలయాలకు దారి దుస్థితి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో మొదటి వార్డు గణేష్‌నగర్‌లో అంగన్‌వాడీకేంద్రానికి వెళ్ళే దారి వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి రోడ్డు పూర్తిగా బురదమయంగా మారి పోయింది. చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, అంగన్‌వాడీ కేంద్రానికి రావడానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ రోడ్డు గుండా బాలింతలు, చిన్నపిల్ల తల్లులు,గర్భిణులు అంగన్వాడీ కేంద్రానికి వెళ్లాలంటేనే ఎక్కడ బురదలో పడతామోనని జంకుతున్నారు.సీసీరోడ్డు వేయాలని మున్సిపల్ అధికారులను కోరుతున్నారు. పట్టణంలోని పోస్టాఫీస్,టెలిఫోన్‌కేంద్రం, ఎస్‌టీఓ గ్రంథాలయం కార్యాలయానికి వెళ్లే రోడ్డు వద్ద శ్రీ కనకదుర్గ ఆలయం నుండి కొలనుపాక రోడ్డు వైపు వచ్చే దారిలో సైతం రైల్వేబిడ్జి కింద భాగంలో మొత్తం బురదమయంగా మారడంతో ఆ కార్యాలయాలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.పాలకులు నామమాత్రంగా మట్టిమొరం పోస్తున్నప్పటికీ పరిస్థితి మాత్రం మారడం లేదు.

పక్కా సీసీరోడ్లు నిర్మించాలి

ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బొమ్మ కంటి బాలరాజు

ఆలేరు పట్టణ మెయిన్‌రోడ్డు నుండి వివిధ రకాల పెన్షనర్లు, ప్రజలు, మహిళలు, వివిధ పనులపై పోస్ట్ ఆఫీస్‌కు వెళ్తుంటారు.ఈ దారిలో గ్రంథాలయం, టెలిఫోన్ ఎక్స్ఛేంజికి కూడా ఈ దారిలోనే ప్రజలు వెళ్తుంటారు.దారి పూర్తిగా బురదమయమై వృద్ధులకు, ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. అధికారులు, రాజకీయ నాయకులు స్పందించాలని ప్రజల తరఫున కోరుతున్నాను.



హరీశ్‌రావు భేషరతుగా క్షమాపణ చెప్పాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న గౌడ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని తృణపాయంగా వదిలేసి ఆమరణ నిరాహార దీక్ష చేసిన నాయకులు రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై అగ్గిపెట్టే దొరకని మాజీ మంత్రి హరీష్‌రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, తక్షణమే మంత్రికి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గండిచెర్వు వెంకన్న గౌడ్ హెచ్చరించారు. నల్లగొండ పట్టణంలోని బీసీ సంఘం కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చేదాకా మంత్రి పదవిని స్వీకరించనని శపదం చేసిన ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అయితే, మలి దశ ఉద్యమంలో మంత్రి పదవిని తృణపాయంగా త్యాగం చేసి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణ రాష్ట్రం వచ్చాకే మళ్ళీ మంత్రి పదవిని స్వీకరించిన గొప్ప నేత కోమటిరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హాఫ్ నాలెడ్జ్ అనడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరేటి మల్లేష్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఈర్ల లింగస్వామి యాదవ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చామకూరి శంకర్, పుట్ట రాకేష్ ముదిరాజ్, నకిరేకంటి అజయ్, దేవేందర్,సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో 'క్యూ'కు చెక్

- సర్కార్ దవాఖానల్లో పేషెంట్లకు వెసులుబాటు
- ఓపీ రిజిస్ట్రేషన్‌కు యాప్ తెచ్చిన కేంద్రం
- 'అభ'ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు
- మొబైల్‌కు వెంటనే రిజిస్ట్రేషన్ నెంబర్
- దవాఖానకు వెళ్లి సేవలు పొందేందుకు ఛాన్స్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్స కోసం వచ్చే రోగులకు సాంకేతికత దన్నుగా నిలుస్తుంది. వేగవంతమైన సేవలను అందించడమే లక్ష్యంగా ఆధునికతకు అధికారులు ప్రాధాన్యత కల్పించారు. అవుట్ పేషంట్ (ఓపి) నమోదు ప్రక్రియలో (అభ) ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ యాప్ అందుబాటులోకి తెచ్చారు. ఇప్పటివరకు (ఈహెచ్ఎంఐఎస్) ఈ హాస్పిటల్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం విధానంలో రోగులు క్యూ పద్ధతిలో ఓపి చీటీలను తీసుకునే విధానం కొనసాగుతోంది. సాంకేతికతను మరింత సులభతరం చేసేందుకు నూతనంగా అభ యాప్ అందుబాటులోకి తెచ్చారు. దీంతో సర్కార్ దవాఖానల్లో ఓపీ కోసం క్యూ లైన్‌లో నిలబడి గంటల కొద్దీ ఎదురుచూసే పరిస్థితులకు ఇక చెక్ పడనుంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం 'అభ' యాప్ ద్వారా ఓపీ సేవలను అందుబాటులోకి తెచ్చింది. ప్రతి దవాఖానకు కేటాయించిన ఒక క్యూఆర్ కోడ్ ద్వారా స్కాన్ చేసి టోకెన్ నంబర్ పొందాలి. ఇందుకు మొదటిసారి ఆస్పత్రికి వెళ్తే.. ఓపీ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ క్యూఆర్ కోడ్‌ను ఫొటో తీసుకుని మొబైల్ సేవ్ చేసుకుంటే.. మరోసారి దవాఖానకు వెళ్లకుండానే



ఇంటివద్ద నుంచే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు ఉంది. స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి



ఒక్కరూ రిజిస్టర్ అయి ఓపీ నంబర్ తీసుకోవచ్చు.

ప్రజల్లో అవగాహన లేక..

ఆయుష్మాన్భారత్ డిజిటల్ మిషన్ ద్వారా కేంద్రం (అభ) యాప్‌ను తీసుకొచ్చింది. దీనిని తెచ్చి చాలా రోజులు అవుతుండగా.. ప్రజల్లో సరైన అవగాహన లేకపోగా వినియోగించేవారి సంఖ్య చాలా తక్కువగా ఉంటుంది. గత మూడు నెలల నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని సేవలు అందుబాటులో ఉన్నాయి. నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి తో పాటు నాగార్జునసాగర్, రామన్నపేట, దేవరకొండ, బోనగిరి, సూర్యాపేట, హుజూర్నగర్, మిర్యాలగూడ, దవాఖానల్లో యాప్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇప్ప టికే ఆయా దవాఖానల నుంచి అభ నంబర్ పొందారు. యాప్ పై సరైన అవగాహన పెంచేందుకు దవాఖానల ఓపీ కౌంటర్ వద్ద సంబంధిత సిబ్బంది రోగులకు యాప్ గురించి అవగాహన కల్పిస్తున్నారు. యాప్‌ను ఇన్ స్టాల్ చేసి రిజిస్టర్ చేస్తున్నారు. అయితే ఈ యాప్ ద్వారా రోగులకు సమయం ఆదా కావడమే కాకుండా మెడికల్ కార్డులు కూడాయాప్ లోనే లభిస్తాయి. పేషెంట్ కు కేటాయించిన అభ నంబర్ ఎంటర్ చేయడం చేస్తే డాక్టర్లు, రోగి మెడికల్ హిస్టరీ ఈజీగా తెలుసుకోవచ్చు. అలాగే పేషెంట్ కు డాక్టర్ మధ్య కమ్యూనికేషన్ కూడా పెరుగుతుంది.

ఇలా యాప్ లో రిజిస్టర్ చేసుకోవాలి

ముందుగా మొబైల్ ప్లే స్టోర్లోకి వెళ్లి (అభ) యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలి. ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్ లేదా ఫేస్ రికగ్నిజేషన్ ద్వారా రిజిస్టర్ అవ్వాలి. అనంతరం మొబైల్నంబర్ ఎంటర్ చేస్తే ఓటీపీ వస్తుంది. ఆ నంబర్‌ను ఎంటర్ చేయగానే ఒక యూనిక్ నంబర్ తో మన అభ కార్డ్ క్రియేట్ అవుతుంది. ఇంటర్ పేస్ లో కనిపించే స్కానర్, ఆప్షన్సె సెలెక్ట్ చేసుకోవాలి. కెమెరా, గ్యాలరీ నుంచి దవాఖాన స్కానర్ ను స్కాన్చేసి ఓపీ డీటెయిల్స్ ఎంటర్ చేయాలి. అనంతరం దవాఖానకు టోకెన్ నంబర్ వస్తుంది. దానిని ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద చూపించాలి. ఇలా దవాఖానలో క్యూలైన్ లో నిలబడాల్సిన అవసరం లేకుండా పేషెంట్ కు ఓపీ ఇస్తారు.



సమాజ మార్పులో కళాకారుల పాత్ర కీలకం

- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోలేటి ప్రభాకర్
- కళలు, పోరాటాలకు ఆయుధాలు పాటల సీడీ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తరతరాలుగా సమాజంలో జరుగుతున్న మార్పులకు పోరాటాలకు ఆయుధాలుగా కళాకారుల పాట కీలక పాత్ర ఉంటుందని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రం ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద గద్దర్ అన్న లేడని ఒరగకే ఎర్రజెండా పాటల సీడీని చొలేటీ ప్రభాకర్ ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. వీర తెలంగాణ విప్లవ పోరాటంలో కళాకారుల పాట తూటాలై పేలిందని అన్నారు. గద్దర్ అన్న పాటలు ప్రజా పోరాటాలకు ఊపిరిలైనాయని తెలిపారు. సిరిమల్లె చెట్టు కింద లచ్చువమ్మో లచ్చువమ్మ చిన్న వైపు కూర్చున్న ఎందుకమ్మో ఎందుకమ్మో, ఈ ఊరు మనదిరా ఈ వాడ మనదిరా దొర ఏందిరో దొర పీకుడెందురో అనే పాటలు ప్రజా ఉద్యమాలకు పోరాటాలకు ఊపిరిలైనాయన్నారు. ఆ వారసత్వంతో ఏ ఎన్ ఫోక్ సాంగ్స్ బ్యానర్ పై గద్దర్ అన్న లేడని ఒరగకే ఎర్రజెండా పాటల సిడి ప్రజలలో ఎంతో ఆదరణ పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లా యువ కారకారుల సారథ్యంలో పాటల సిడి రావడం అభిన ందనీయమని అన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కళాకారుల ఆట ఆట ద్వారా సమాజంలో నిరక్షరాస్యత, పాతుకుపోయిన మూఢనమ్మకాలు పారదోలడానికి ఉవ్వెత్తున సాగిన కళాకారుల ఉద్యమాలు ఆటపాట ఎంతో దోహదపడ్డాయని, కలలు సమాజ మార్పుకు నాంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నేతలు జాగృతి రాష్ట్ర నాయకులు భువనగిరి దేవేందర్, విద్యావంతులు వేదిక జిల్లా అధ్యక్షుడు పందుల సైదులు గౌడ్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు ఇందూరు సాగర్, మహిళా నాయకురాలు బొల్లెపల్లి మంజుల, విద్యార్థి జిల్లా నాయకుడు కొండేటి మురళి రెడ్డి, సంక్షేమ సంఘం నాయకుడు వెంకట్ రెడ్డి, తెలంగాణ కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ కుమార్, తెలంగాణ కళావేదిక రాష్ట్ర కార్యదర్శి కాటేపాక శంకర్, తెలంగాణ కళా వేదిక నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు అంజి,



సీనియర్ కళాకారులు నకిరే కంటి సైదులు, జిల్లా యూత్ నాయకుడు కొత్తపల్లి ప్రమోద్, కత్తుల విజయ, అద్దంకి శంకర్,బోగారి వెంకన్న, తెలంగాణ కళావేదిక జిల్లా కోశాధికారి కంచి శ్రీనివాస్ పాల్గొన్నారు.